RNI APTEL/2010/36743

www.bharathasakthi.com



భారత శక్తి ®

తెలుగు దినపత్రిక

VOICE OF INDIAN

Published from Vijayawada, Kadapa, Hyderabad,Guntur, Kurnool, Khammam, & Warangal



సంపుటి: 15 సంచిక:241 విజయవాడ, మంగళవారం, 3 జూన్ 2025 పేజీలు: 8 వెల: 1.00

## బనకచర్ల ప్రాజెక్ట్‌పై న్యూఢిల్లీలో ముగిసిన సమావేశం..

# కీలక అంశాలు ప్రస్తావన

న్యూఢిల్లీ, జూన్ 02: ఆంధ్రప్రదేశ్‌లోని పోలవరం- బనకచర్ల ప్రాజెక్టుపై ఉన్నతాధికారుల సమావేశం ముగిసింది. సోమవారం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక శాఖ ఉన్నతాధికారులతో ఏపీ అధికారులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా దాదాపు రెండు గంటల పాటు ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏపీ ఆర్థిక శాఖ కార్యదర్శి పియూష్ కుమార్, నీటిపారుదల శాఖ సలహాదారు వేంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ ప్రాజెక్ట్‌పై కేంద్ర ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు లేవనెత్తిన పలు సందేహాలకు ఏపీ అధికారులు సమాధానాలు ఇచ్చారు.

బనకచర్ల ప్రాజెక్ట్‌ను ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్ట్ వల్ల రైతులకు అత్యధిక మేలు జరుగుతుందని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. అలాగే పలు ప్రాంతాలకు సాగు, తాగు నీరు సైతం అందించవచ్చని ప్రభుత్వం చెబుతోంది. ఈ బనకచర్ల ప్రాజెక్ట్ వల్ల ముఖ్యంగా రాయలసీమ జిల్లాలకు అత్యధిక లబ్ధి చేకూరనుంది. వీటితోపాటు ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు సైతం నీటి సమస్య తీరనుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. దాదాపు 80 లక్షల మంది ప్రజలకు ఈ ప్రాజెక్ట్ వల్ల ఉపయోగం కలగనుందని పేర్కొంటోంది. ఈ నేపథ్యంలో ఈ బనకచర్ల ప్రాజెక్ట్ ద్వారా గోదావరి వరదనీటిని రాయలసీమ బేసిన్‌కు తరలించడం వల్ల కలిగే లాభాలను కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శికి ఏపీ అధికారులు వివరించారు. ఈ ప్రాజెక్ట్‌పై తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభ్యంతరాల గురించి



కేంద్ర ఆర్థిక శాఖ ఉన్నతాధికారులకు ఏపీ అధికారులు వివరించినట్లు తెలుస్తోంది.

ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ గురించి ప్రధాని నరేంద్ర మోదీకి సీఎం చంద్రబాబు తన ఢిల్లీ పర్యటనలో భాగంగా వివరించారు. అలాగే ఈ ప్రాజెక్ట్‌పై జలవనరుల శాఖ మంత్రికి సీఎం చంద్రబాబు లేఖ రాశారు. నదులు అనుసంధానంతోపాటు దేశంలో అనేక ప్రాజెక్టులు చేపడుతున్న వేళ.. రాయలసీమలోని జిల్లాలకు బనకచర్ల ద్వారా నీరు అందాలని తమ ప్రభుత్వం భావిస్తోందని ఆ లేఖలో స్పష్టం చేశారు. గోదావరి వరదనీటిని సముద్రంలోకి వృథాగా పంపే కంటే.. బనకచర్ల ద్వారా రాయలసీమతోపాటు ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు పంపడం వల్ల ప్రజలకు మేలు జరుగుతుందని ఏపీ ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. ఈ బనకచర్ల ప్రాజెక్ట్‌ను రూ.81 వేల కోట్లతో ఏపీ ప్రభుత్వం చేపట్టనున్న సంగతి తెలిసిందే.

## 'మా అమ్మ ఎక్కడుంది?'..

# సుప్రీంకోర్టులో యువకుడి పిటిషన్

దిల్లీ: తన తల్లిని అక్రమంగా నిర్బంధించారని అస్సాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఒక యువకుడు ఆరోపణలు చేశాడు. ఆమె ఎక్కడుందో తెలియడం లేదని.. ఆమెను కోర్టులో



హాజరుపరచాలని కోరుతూ సుప్రీంకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశాడు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపేందుకు సర్వోన్నత న్యాయస్థానం అంగీకరించింది.

మనోవర బెవా అనే మహిళ బంగ్లాదేశ్‌కు చెందిన వ్యక్తిగా పరిగణిస్తూ గతంలో అస్సాం ప్రభుత్వం ఆమెను అదుపులోకి తీసుకుంది. మూడేళ్ల పాటు నిర్బంధ శిబిరంలో ఉంచారు. 2019లో ఆమెకు నిర్బంధం నుంచి విముక్తి కలిగింది. నాడు మనోవరకు సుప్రీంకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. నాటినుంచి వాటిని పాటిస్తూ అస్సాంలో ఉంటున్న ఆమెను ఇటీవల పోలీసులు మళ్లీ నిర్బంధించారు. అయితే తన తల్లి గురించి ఏ సమాచారం లేదని ఆందోళనకు గురైన ఆమె కుమారుడు సుప్రీంకోర్టును ఆశ్రయించాడు.

"నిర్బంధ శిబిరం నుంచి విడుదలయ్యాక సుప్రీంకోర్టు ఇచ్చిన షరతులను పాటిస్తూ నా తల్లి జీవిస్తోంది. కానీ, ఇటీవల స్టేట్‌మెంట్ నమోదు చేయాలంటూ మా అమ్మను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించారు. అక్కడికి వెళ్లిన ఆమె మళ్లీ తిరిగి రాలేదు. తన కోసం పోలీస్‌స్టేషన్‌కు వెళ్లిన ఆమెను కలుసుకోలేకపోయాను. నా తల్లికి సంబంధించిన కేసు ఇంకా సుప్రీంకోర్టులో పెండింగ్‌లోనే ఉందని పోలీసులకు చెప్పేందుకు ప్రయత్నించా. అయినప్పటికీ ఆమెను విడుదల చేసేందుకు వారు నిరాకరించారు. మా అమ్మ ఎక్కడుందో తెలియడం లేదు. తనని కోర్టులో హాజరుపరచాలని కోరుతున్నా" అని బాధితుడు పిటిషన్‌లో పేర్కొన్నాడు.

## అరాచక శక్తులను కాపాడటానికి

# రాజకీయాన్ని వాడుకోవద్దు



విజయవాడ, జూన్ 02: వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మంగళవారం తెనాలిలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో వైఎస్ జగన్ పర్యటనపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందించారు. సోమవారం విజయవాడలో మంత్రి నాదెండ్ల మనోహర్ విలేకర్లతో మాట్లాడుతూ.. తెనాలిలో వాస్తవ పరిస్థితులు తెలుసుకుని పర్యటన చేయాలని వైఎస్ జగన్‌కు ఆయన సూచించారు. జగన్ ప్రభుత్వ హయాంలో తెనాలిని గంజాయి అడ్డగా మార్చేశారని విమర్శించారు. దీంతో పోలీసులు సైతం మిమ్మల్ని ఆపలేరనే విధంగా గంజాయి బ్యాచ్ తయారైందన్నారు.

గతంలో తన స్నేహితుడి కుమారుడిని సైతం అడ్డుకొని దాడి చేశారని ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ గుర్తు చేశారు. అయితే ఎన్నికల సమయంలో వైసీపీ అభ్యర్థి బహిరంగ సభలో ఐదు నిమిషాల్లోనే ఎన్నిక పూర్తయిపోతుందన్నారని.. ఈ గంజాయి బ్యాచ్‌ను చూసుకునే ఆయన అలాంటి వ్యాఖ్యలు చేశారన్నారు. లా అండ్ ఆర్డర్ అంటే ఈ బ్యాచ్‌కు భయం లేకుండా తయారయిందని చెప్పారు.

ఎన్నికల పోలింగ్ రోజు సుధాకర్ అనే వ్యక్తిని మీ పార్టీకి చెందిన గంజాయి బ్యాచ్ దాడి చేయడం నిజం కాదా? అని వైఎస్ జగన్‌ను మంత్రి నాదెండ్ల మనోహర్ సూటిగా ప్రశ్నించారు. అరాచక శక్తులను కాపాడటానికి రాజకీయాన్ని వాడుకో వద్దంటూ మాజీ సీఎం వైఎస్ జగన్‌కు హితవు పలికారు. తెనాలి పర్యటనపై ఆలోచించుకోవాలని వైఎస్ జగన్‌కు ఈ సందర్భంగా ఆయన కీలక సూచన చేశారు. గత ఐదేళ్లలో ఈ బ్యాచ్ ఎంత మందిని ఇబ్బంది పెట్టారన్నారు. ఇక తెనాలిలోని ఐతా నగర్‌లో ఎంతో మంది తల్లులు భయభ్రాంతులకు గురయ్యారన్నారు.

గంజాయి మత్తు ద్వారా ఎంతో మంది యువత చెడు మార్గం పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి కోసం ఒక యువకుడు తల్లినీ కొట్టడానికి కూడా వెనకాడటం లేదన్నారు. వల్లభాపురం అనే గ్రామంలో గంజాయి విచ్చలవిడిగా విక్రయిస్తున్నారని చెప్పారు. మీ హయంలో లా అండ్ ఆర్డర్ కోసం మీరు ఏమి చేశారంటూ వైఎస్ జగన్‌ను ఆయన సూటిగా నిలదీశారు. తెనాలిలో పర్యటించి వైఎస్ జగన్ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని విమర్శించారు. గతంలో అమలాపురంలో కులాలు మధ్య చిచ్చు పెట్టి లబ్ధి పొందాలని చూసిన విషయాన్ని అప్పుడే మర్చిపోయారా? అంటూ వైఎస్ జగన్‌కు మంత్రి నాదెండ్ల మనోహర్ చురకలంటించారు.

## నేరస్థులకు రంగులు పూసి రాజకీయాలు చేస్తున్నారు: హెూం మంత్రి అనిత

విజయవాడలోని సత్యనారాయణపురంలో నూతన పోలీస్ స్టేషన్‌ను హెూం మంత్రి అనిత ప్రారంభించారు. నేరస్థులకు కులం, మతం అంటూ రంగులు పూసి రాజకీయాలు చేస్తున్నారని ఆమె మండిపడ్డారు. వైకాపా ప్రభుత్వంలో సుధాకర్, వరప్రసాద్‌ను అవమానించినప్పుడు జగన్ ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు. తెనాలిలో కానిస్టేబుల్‌పై రౌడీ షీటర్లు దాడి చేయడంపై పోలీసులు చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటారని స్పష్టం చేశారు. ఈ వార్త చదివారా: స్థలాలైతే తీసేసుకున్నారు... కాటేజీలు కట్టిందేలేదు



## తిరువూరు నగర పంచాయతీ

# పీఠం తెదేపా కైవసం



తిరువూరు: ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ పదవిని తెదేపా సొంతం చేసుకుంది. ఛైర్‌పర్సన్‌గా కొలికపోగు నిర్మల ఎన్నికయ్యారు. స్థానిక ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఎక్స్ అఫీషియో ఓటుతో పాటు 11 మంది తెదేపా కౌన్సిలర్లు ఆమెకు మద్దతు ప్రకటించారు. వైకాపా అభ్యర్థికి 9 మంది కౌన్సిలర్లు మద్దతు పలికారు. గతంలో కోరం లేకపోవడం తదితర కారణాలలో పలుమార్లు ఎన్నిక వాయిదా పడింది. సోమవారం కోరం సరిపోవడంతో ఛైర్‌పర్సన్ ఎన్నికను అధికారులు నిర్వహించారు.

తిరువూరు నగర పంచాయతీలో 20 మంది వార్డు కౌన్సిలర్లు ఉన్నారు. వీరిలో వైకాపాకు చెందిన ఎ.రమాదేవి విదేశాల్లో ఉన్నారు. మిగిలిన 19 మంది వార్డు కౌన్సిలర్లు, ఎక్స్ అఫీసియో సభ్యుడి హెూదాలో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఈ ఎన్నికలో పాల్గొన్నారు.

## తూర్పుగోదావరి జిల్లాలో

# ఘోర ప్రమాదం.. ఐదుగురి మృతి

రంగంపేట: తూర్పుగోదావరి జిల్లా రంగంపేట మండలం వడిశలేరు సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆయిల్ ట్యాంకర్‌ను వెనకనుంచి కారు ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. కారు రాజమహేంద్రవరం నుంచి కాకినాడ వైపు వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. మృతులను రాజమహేంద్రవరం కవలగొయ్యికి చెందిన వారిగా గుర్తించారు. ప్రమాద ఘటనతో ఏడీబీ రోడ్డుపై భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. సంఘటన స్థలికి చేరుకున్న పోలీసులు వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరిస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం దగ్గర్లోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

## భక్తుడి ముసుగులో నినాదాలు చేసిన వైసీపీ నేత అచ్చారావు

తిరుమల.. క్యూలైన్లలో నినాదాల ఘటన లో కీలక పరిణామం చోటు చేసుకుంది. భక్తుడి ముసుగులో నినాదాలు చేసిన వైసీపీ నేత అచ్చారావుపై ఇప్పటికే పోలీసులు బైండోవర్ కేసు నమోదు చేశారు. క్యూలైన్లలో నినాదాలు చేస్తున్న సమయంలో వీడియోలు చిత్రీకరించింది.. టీటీడీ ఆరోగ్య శాఖ ఉద్యోగి విజయరావుగా గుర్తించారు. ఈ క్రమంలో విజిలెన్స్ అధికారులు విజయరావును అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నారు. భక్తుడి ముసుగులో వైసీపీ నేత నిరసనను చిత్రీకరించి సోషల్ మీడియాలో ప్రచారం వెనుక ఎవరు ఉన్నారన్న దానిపై భద్రతా సిబ్బంది విచారిస్తున్నారు. ఈ కుట్ర వెనుక ఎవరి హస్తం వుంది.. అసలు సూత్రధారులు ఎవరనే దానిపై కూడా అధికారులు విచారిస్తున్నారు.కాగా తిరుమల క్యూలైన్లలో నినాదాల ఘటనపై టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. క్యూ లైన్లో వైసీపీ నాయకుడు అచ్చారావు ఉద్దేశపూర్వకంగా భక్తులను రెచ్చగొట్టి నినాదాలు చేశారని ఆయన ఆరోపించారు. తిరుమలలో రాజకీయ ప్రసంగాలు చేయకూడదని నియమ నిబంధనలు ఉన్నాయని, ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తిరుమలలో అన్యాయాలు జరుగుతున్నాయంటూ ప్రజల్లో ఒక భావన తీసుకువెళ్లేలా వైసీపీ దుష్ప్రచారం చేస్తోందని విమర్శించారు.

## నెల్లూరులో కర్ణాటక డీఆర్ఐ అధికారుల సోదాలు

నెల్లూరు: నెల్లూరులోని మండపాలవీధిలో కర్ణాటక డీఆర్ఐ అధికారులు సోదాలు నిర్వహించారు. బంగారం అక్రమ రవాణా చేసినట్లు నేషనల్ జ్యువెలరీ షాపు యజమాని భావిష్ జైన్‌పై ఆరోపణలు వచ్చాయి. దీంతో ఈ కేసుకు సంబంధించి డీఆర్ఐ అధికారులు బంగారం దుకాణంలో తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో డీఆర్ఐ అధికారులతో స్థానిక బంగారు దుకాణాల యజమానులు వాగ్వాదానికి దిగారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



భారత శక్తి
VOICE OF INDIAN

# కరిగిపోతున్న డాలర్ డ్రీమ్స్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల తీసుకున్న ఒక సంచలనాత్మక నిర్ణయం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. అమెరికా రాయబార కార్యాలయాలు విద్యార్థి వీసాల జారీని తక్షణమే నిలిపివేయాలని ఆదేశించారు. ఈ నిర్ణయం, ముఖ్యంగా చైనీస్ విద్యార్థులపై తీవ్ర ప్రభావం చూపనుంది, ఎందుకంటే వారు అమెరికాలో అత్యధిక సంఖ్యలో ఉన్నత విద్య కోసం వచ్చే అంతర్జాతీయ విద్యార్థులలో రెండవ అతిపెద్ద సమూహం.ట్రంప్ నిర్ణయం అమెరికా, చైనా మధ్య కొనసాగుతున్న వాణిజ్య ఉద్రిక్తతల నేపథ్యంలో వచ్చింది. ట్రంప్ పరిపాలన గతంలోనూ వీసా విధానాలను కఠినతరం చేసినప్పటికీ, ఈ సారి చైనీస్ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించడం గమనార్హం. అమెరికా రాష్ట్ర కార్యదర్శి మార్కో రూబియో తన ట్వీట్‌లో, చైనీస్ కమ్యూనిస్ట్ పార్టీతో సంబంధాలు ఉన్న విద్యార్థులు లేదా కీలక రంగాలలో చదువుతున్న వారి వీసాలను రద్దు చేయడం ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఈ కీలక రంగాలలో సాంకేతికత, ఇంజనీరింగ్, శాస్త్రీయ పరిశోధనలు ఉండవచ్చని భావిస్తున్నారు.అమెరికాకు తమ పిల్లల్ని పంపాలంటే తల్లిదండ్రులు ఒకటికి పదిసార్లు ఆలోచిస్తున్నారు. అమెరికా అధ్యక్షునిగా డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధికారాన్ని చేపట్టిన తర్వాత అక్కడి యూనివర్సిటీలపై, విదేశీ విద్యార్థులపై ఆంక్షలకు తెర లేపారు. అమెరికాకు తమ పిల్లల్ని పంపించి నిజంగానే మంచివిద్యను అందించాలనుకొనే తల్లిదండ్రులు ఉన్నారు.మన సమాజంలో, ఎంత ఖర్చయినా సరే పిల్లల్ని అమెరికా పంపి తమ స్టేటస్ పెంపుగా భావిస్తున్న తల్లిదండ్రులూ ఉన్నారు. ఆసియా దేశాల నుంచి 1960 దశకంలో అనేక విద్యావంతులు అమెరికాకు వెళ్లారు. మన దేశం నుంచి కూడా అమెరికాకు అప్పుడు అవ సరమైన శాస్త్రజ్ఞులు, ఇంజనీర్లు, డాక్టర్లు వలస వెళ్లారు. అక్కడ పీహెచ్‌డీలు పూర్తి చేసి తమ రంగాల్లో రాణించారు. మన దేశానికి ఎంతో పేరు తెచ్చిన వారు ఉన్నారు. ఇప్పుడు అమెరికన్ ఐటీ కంపెనీలకు సీఈఓలుగా మనవాళ్లు ఎదిగినట్టుగానే అప్పుడు వివిధ రంగాల్లో మనవాళ్లు ప్రఖ్యాతి గడించారు. విభిన్నమైన ఆలోచనలకు కేంద్ర బిందువుగా అమెరికా విశ్వవిద్యాలయాలు పేరు తెచ్చుకున్నాయి. రాజకీయ, ఆర్థిక, సామాజిక, వైజ్ఞానిక రంగాల్లో పలువురుమేధావులను అక్కడి యూనివర్సిటీలు అందించాయి. మన దేశంలో ఎమర్జెన్సీ విధించినప్పుడు శాన్‌ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సులేట్ ఎదుట అక్కడి విశ్వవిద్యాలయాల్లో చదువుతున్న మన దేశ విద్యార్థులు కొందరు నిరసన తెలిపారు. భారత కాన్సులేట్ అధికారులకు ఇది కోపం తెప్పించింది. నిరసన తెలిపిన ఆ విద్యార్థుల పేర్లు ఇవ్వాల్సిందిగా యూనివర్సిటీని అడిగారు. అయితే, నిరసన తెలపడం వారి హక్కు, వారి పేర్లను ఇచ్చేది లేదని యూనివర్సిటీ స్పష్టం చేసింది. ఇది గత కాలం ముచ్చట. ఇప్పుడు ట్రంప్ సర్కారులో అలాంటి విద్యార్థుల వీసాలు రద్దు కావచ్చు.అమెరికాకు వలస వస్తున్న విద్యార్థులు వీసా పొందే సమయంలోనే ఇప్పుడు తమ 'కాండాక్టు సర్టిఫికెట్' ఇచ్చుకోవాల్సి ఉంటుంది. సోషల్ మీడియాలో వారి భావజాలాన్ని నిశితంగా పరిశీలించడం జరుగుతుంది. అమెరికా యూనివర్సిటీల్లోని మన దేశ విద్యార్థులు ఇప్పటికే తమ సోషల్ మీడియా ఖాతాలను తొలగించుకొని ఉంటారు. కొత్తగా అమెరికాకు వెళ్లాలనుకొనే విద్యార్థులు ఇక రాజకీయ నిరసన ప్రదర్శనల్లో పాల్గొని వున్నా, అక్కడ క్లాసులు ఎగ్గొట్టినా వీసాలకు ముప్పే. ట్రంప్ సర్కారు అనుసరిస్తున్న.ఈ ధోరణిని అక్కడి కోర్టులు తప్పు పడుతున్నా, ఇది మన దేశంలో పిల్లల్ని అమెరికాకు పంపించాలని కలలు గన్న తల్లిదండ్రులకు ఆందోళన కలిగిస్తున్నది. అమెరికాలో డాలర్ డ్రీమ్స్ ఇక అంత సులభం కాదని విద్యార్థులూ కలత చెందుతున్నారు.ఎలాగోలా వీసా సంపాదించినా అమెరికాలో ఇక మన బతుకు దుర్భరమేనని సాధారణ అభిప్రాయం మన విద్యార్థుల్లో కలుగుతోంది. ఇప్పటి వరకు దాదాపు మూడున్నర లక్షల మంది విద్యార్థులు ప్రతి ఏటా మన దేశం నుంచి అమెరికాలో చదువుల కోసం వెళుతున్నారు. ఈ విద్యా సంవత్సరంలో అక్కడి షరతులు, నిబంధనలను గమనిస్తే గాని అమెరికాలో భారతీయ విద్యార్థుల పరిస్థితి ఏమిటనేది తేలుతుంది ట్రంప్ పరిపాలన చైనీస్ కమ్యూనిస్ట్ పార్టీతో సంబంధాలు ఉన్న విద్యార్థులు అమెరికా యొక్క సున్నితమైన సాంకేతిక రహస్యాలను యాక్సెస్ చేయవచ్చనే ఆందోళనను వ్యక్తం చేసింది.అమెరికా?చైనా మధ్య కొనసాగుతున్న సుంకాల యుద్ధం ఈ నిర్ణయానికి ఒక కారణంగా ఉండవచ్చు. చైనా నుండి దిగుమతులపై అధిక సుంకాలు విధించడంతో పాటు, ఈ వీసా ఆంక్షలు చైనాపై ఒత్తిడి పెంచే వ్యూహంగా భావించబడుతోంది.ట్రంప్ పరిపాలన ఇమ్మిగ్రేషన్ విధానాలను కఠినతరం చేయడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకుంది.ఈ నిర్ణయం చైనీస్ విద్యార్థులతో పాటు, ఇతర దేశాల నుండి వచ్చే విద్యార్థులను కూడా ఆందోళనకు గురిచేస్తోంది. అమెరికా యొక్క విభిన్న సంస్కృతి మరియు అగ్రగామి విద్యా సంస్థలు అంతర్జాతీయ విద్యార్థులను ఆకర్షిస్తాయి. కానీ, ఈ కఠిన వీసా విధానాలు వారి కలలను నీరుగార్చే అవకాశం ఉంది. ఇది అమెరికా యొక్క విద్యా రంగంపై కూడా ఆర్థిక ప్రభావం చూపవచ్చు, ఎందుకంటే అంతర్జాతీయ విద్యార్థులు దేశ ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన సహకారం అందిస్తారు.ఈ ఆంక్షల కారణంగా, చైనీస్ విద్యార్థులు కెనడా, యూరప్, ఆస్ట్రేలియా వంటి ఇతర దేశాల వైపు మొగ్గు చూపే అవకాశం ఉంది. ఈ దేశాలు అంతర్జాతీయ విద్యార్థులను స్వాగతించే విధానాలను అమలు చేస్తున్నాయి. అయితే, అమెరికా యొక్క ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయాలు, పరిశోధనా అవకాశాలు ఇప్పటికీ చాలా మంది విద్యార్థులకు ఆకర్షణీయంగా ఉన్నాయి.

# కేబినెట్‌లో ఎర్త్...బెర్త్... పది రోజుల్లో విస్తరణ...

విజయవాడ, జూన్ 2,

కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతోంది. జూన్ 4 నాటికి కూటమి ఏడాది పాలన పూర్తి చేసుకోనుంది. గత ఏడాది జూన్ 4న ఫలితాలు వచ్చాయి. టిడిపి కూటమి సూపర్ విక్టరీ సాధించింది. అయితే అభివృద్ధి పనులపై ఫుల్ ఫోకస్ పెట్టింది. అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనులు ప్రారంభించింది. ఈ నెలలోనే రెండు కీలక పథకాలకు శ్రీకారం చుట్టనుంది. అయితే రాజకీయంగా పట్టు పెంచుకునేందుకు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రయత్నిస్తోంది. అందులో భాగంగా పెద్ద ఎత్తున నామినేటెడ్ పదవులను ప్రకటించింది. అయితే ఇప్పుడు ఏడాది పాలన సందర్భంగా కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం కనిపిస్తోంది. ఇంకా పెండింగ్లో ఉన్న నామినేటెడ్ పదవులతో పాటు మంత్రివర్గ విస్తరణ చేపట్టాలని ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. మెగా బ్రదర్ నాగబాబుకు మంత్రి పదవి పై హామీ ఇచ్చారు. ఒకవేళ మంత్రివర్గ విస్తరణ జరిగితే నాగబాబు తో పాటు బిజెపి ఎమ్మెల్యే ఒకరికి క్యాబినెట్లో అవకాశం కల్పించే పరిస్థితి ఉన్నట్లు తెలుస్తోంది.రాజ్యసభ పదవుల భర్తీ సమయంలో నాగబాబుకు సర్దుబాటు చేయలేకపోయారు. ఆ సందర్భంలో ఏపీ సీఎం చంద్రబాబు ప్రత్యేక ప్రకటన చేశారు. మెగా బ్రదర్ నాగబాబును రాష్ట్ర క్యాబినెట్లోకి తీసుకుంటున్నట్లు చెప్పుకొచ్చారు. అందుకు తగ్గట్టుగానే నాగబాబు ఎమ్మెల్సీ అయ్యారు. కానీ ఇంతవరకు ఆయనకు మంత్రి పదవి ప్రకటించలేదు. ఎప్పుడు అనేది ఇంతవరకు స్పష్టత రావడం లేదు. అయితే ఇప్పుడు ఏడాది పాలన పూర్తవుతున్న తరుణంలో కొందరు మంత్రుల పనితీరుపై సీఎం చంద్రబాబు అసహనంతో ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో మంత్రివర్గ ప్రక్షాళన తప్పదని అభిప్రాయం వ్యక్తం అవుతుంది. మారుతున్న లెక్కలతో మంత్రివర్గ ప్రక్షాళన తప్పదనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. సీఎం చంద్రబాబు సైతం ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుంటున్నారు. పనితీరు మెరుగుపరుచుకోవాలని సూచిస్తున్నారు. అయితే కొందరి మంత్రుల పనితీరులో మార్పు రాకపోవడంతో వారిని మార్చేందుకు సిద్ధపడుతున్నట్లు ప్రచారం సాగుతోంది.ప్రస్తుతం రాష్ట్ర క్యాబినెట్లో ఒక మంత్రి పదవి ఖాళీగా ఉంది. 25 మంది మంత్రులకు గాను 24 మంది మాత్రమే ఉన్నారు. ఖాళీగా ఉన్న ఆ స్థానాన్ని నాగబాబుతో భర్తీ చేస్తారు. అదే సమయంలో బిజెపికి మరో మంత్రి పదవి కేటాయించాలన్న డిమాండ్ వస్తోంది. ఇప్పటికే కేంద్రంలో తెలుగుదేశం పార్టీకి రెండు మంత్రి పదవులు కేటాయించారు. ఈ లెక్కన ఏపీలో కూడా బిజెపికి మరో మంత్రి పదవి ఇవ్వాలని కేంద్ర పెద్దలు కోరుతున్నట్లు సమాచారం. అయితే ఇప్పుడు బిజెపికి మంత్రి పదవి ఇవ్వాలంటే ఒక మంత్రి ఉద్వాసన ఖాయం. అయితే ఒకరినే మంత్రి పదవి నుంచి తొలగిస్తే ఇబ్బందికర పరిస్థితులు వస్తాయని చంద్రబాబు భావిస్తున్నట్లు తెలుస్తోంది. పనితీరు బాగాలేని ఓ ముగ్గురు నుంచి ఐదుగురు మంత్రులను తొలగిస్తే.. వారి స్థానంలో కొత్త వారికి అవకాశం ఇవ్వొచ్చని ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. అయితే అనవసరంగా తేనె తుట్టను కదుపుతారా? అన్నది ఒక అనుమానమే.పనితీరు బాగా లేకపోవడంతో.. మహానాడు విజయవంతంగా పూర్తయింది. టిడిపి శ్రేణుల్లో జోష్ నెలకొంది. ఇటువంటి పరిస్థితుల్లో ఓ ముగ్గురు మంత్రులను తప్పిస్తారని ప్రచారం జరుగుతోంది. వారి పనితీరు ఏమాత్రం ఆశాజనకంగా లేదని తెలుస్తోంది. ఇంతకుముందే సీఎం చంద్రబాబు పలుమార్లు వారిని హెచ్చరించినట్లు సమాచారం. ముఖ్యంగా గోదావరి జిల్లాకు చెందిన ఓ మంత్రి పనితీరు అస్సలు బాగోలేదని.. ఆయనపై వివాదాలు నడుస్తున్నాయని ప్రచారం సాగుతోంది. ఇంకోవైపు ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన ఓ మంత్రి సైతం పెద్దగా ప్రభావం చూపలేకపోతున్నారని తెలుస్తోంది. ఈ జాబితాలో రాయలసీమ జిల్లాకు చెందిన ఓ మంత్రి కూడా ఉన్నారని సమాచారం. అయితే టీడీపీలో చాలామంది ఆశావహులు ఉన్నారు. అనవసరంగా ఇప్పుడు మంత్రి పదవులను గెలికితే అసలుకే ఎసరు వస్తుందన్న విశ్లేషణలు కూడా ఉన్నాయి. అందుకే సీఎం చంద్రబాబు ఆచితూచి నిర్ణయాలు తీసుకునే అవకాశం కనిపిస్తోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# ఆ మూడు శాఖలపైనే జనసేన దృష్టి

విజయవాడ, జూన్ 2,

జనసేన అధినేత పవన్ కల్యాణ్ తమ పార్టీకి కేటాయించిన మూడు శాఖలపై మాత్రం ఫోకస్ పెట్టారు. ఉప ముఖ్యమంత్రిగా మిగిలిన శాఖలను ఆయన ఇటీవల కాలంలో పట్టించుకోవడం లేదు. ప్రభుత్వం ఏర్పాటయిన తొలినాళ్లలో హోంశాఖపై పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు అప్పుడు సంచలనమే అయ్యాయి. హోంమంత్రికి చేతకాకుంటే తాను ఆ శాఖను తీసుకోవాల్సి వస్తుందని కూడా అని ఆయన ఒకరకంగా టీడీపీకి కేటాయించిన శాఖలపై కూడా కాస్త కటువుగానే వ్యవహరించేవారు. కానీ గత కొద్ది రోజుల నుంచి మాత్రం తమ పార్టీకి కేటాయించిన శాఖల పర్యవేక్షణకు మాత్రమే పరిమితమయినట్లు కనిపిస్తుంది. మిగిలిన శాఖల జోలికి ఆయన పోవడం లేదు.ప్రధానంగా తాను నిర్వహిస్తున్న గ్రామీణాభివృద్ధి శాఖతో పాటు అటవీ శాఖపై కూడా ఇప్పటికే పట్టు సంపాదించిన పవన్ కల్యాణ్ స్థానిక సంస్థలకు నిధులను విడుదల చేయడంలో సక్సెస్ అయ్యారు. గ్రామీణ రహదారులను మెరుగుపర్చేందుకు కూడా నిధులను కేటాయించారు. ప్రతి గ్రామంలో రక్షిత మంచినీటి సదుపాయాన్ని కల్పించేలా తగిన చర్యలు తీసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతో పాటు వివిధ కేంద్ర ప్రాయోజిత పథకాలను కూడా రాష్ట్రానికి తీసుకు వచ్చి గ్రామీణాభివృద్ధి పాలనలో గతంలో ఎన్నడూ రాని విధంగా నిధులు రప్పించే ప్రయత్నం చేస్తున్నారు. కేంద్రంలోని బీజేపీ నేతలతో ఉన్న సత్సంబంధాలతో మెరుగ్గా నిధులను రాష్ట్రానికి తెచ్చేందుకు కృషి చేస్తున్నారు. ఇక తన పార్టీకి చెందిన కందుల దుర్గేష్ కు పర్యవేక్షిస్తున్న సినిమాటోగ్రఫీ, టూరిజంపైన కూడా పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. ముఖ్యంగా సినీ థియేటర్లలో బంద్ కు ఎగ్జిబిటర్లు పిలుపునిచ్చిన తర్వాత పవన్ కల్యాణ్ స్వయంగా రంగంలోకి దిగారు. థియేటర్లలో సోదాలు, దాడులు చేయిస్తూ ఆహార పదార్థాల ధరలను తగ్గించేలా చర్యలు తీసుకున్నారు. తన సినిమా హరిహర వీరమల్లు రిలీజ్ కు ముందు ఈ బంద్ నిర్ణయం పై ఆగ్రహంతో పవన్ ఈ దాడులు చేయిస్తున్నారన్న విమర్శలు వినిపించినప్పటికీ థియేటర్లలో ఆహార వస్తువుల ధరలు పది నుంచి ఇరవై శాతానికి తగ్గిస్తూ యాజమాన్యాలు నిర్ణయం తీసుకోవడంతో పవన్ చర్యల వల్లనేనని ప్రజలు భావిస్తున్నారు. మరో ముఖ్యమైన శాఖ పౌర సరఫరాల శాఖ. ఈ శాఖ చాలా కీలకమైనది కూడా. పేదలతో నిత్యం టచ్ లో ఉండే శాఖ కావడంతో పవన్ దీనిపై కూడా దృష్టిపెట్టారు. పవన్ కల్యాణ్ నేరుగా రంగంలోకి దిగి రేషన్ దుకాణాలను ఈ రోజు నుంచి రెండు పూటలా నిర్వహించేలా ఆదేశాలు విడుదల చేయించగలిగారు. అంతేకాదు ఆదివారం కూడా రేషన్ సరుకులు ఇవ్వాలని తెలిపారు. రేషన్ ను గత ప్రభుత్వం వాహనాల ద్వారా అందచేయడం వల్ల ఎక్కువగా దుర్వినియోగం అవుతుందని, అందుకే రేషన్ దుకాణాల ద్వారానే పంపిణీ చేయాలని నిర్ణయించడం వెనక కూడా పవన్ కల్యాణ్ ఆలోచన ఉంది. రేషన్ దుకాణాల్లో బియ్యంతో పాటు నూనె, పప్పు వంటి వస్తువులను కూడా చౌకగా సరఫరా చేయాలని నిర్ణయించారు.మొత్తం మీద పవన్ కల్యాణ్ మూడింటిపైనే దృష్టి పెట్టినట్లు కనిపిస్తుంది. తమకు అప్పగించిన శాఖల్లో వైఫల్యం ఉండకూడదన్నది ఆయన ఆలోచనగా ఉంది.

# టెన్త్ వాల్యుయేషన్ లో తీవ్రమైన లోపాలు

విజయవాడ, జూన్ 2,

ఆంధ్రప్రదేశ్‌లో 2025 మార్చిలో నిర్వహించిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో వాల్యుయేషన్ లో తీవ్రమైన లోపాలు వెలుగులోకి వచ్చాయి. ఫలితంగా పాఠశాల విద్యాశాఖ అప్రమత్తమై చర్యలకు ఉపక్రమించింది. తొలిసారిగా, ఘోరమైన తప్పిదాలకు పాల్పడిన ఐదుగురు మూల్యాంకనాధికారులను సస్పెండ్ చేసినట్లు అధికారికంగా ప్రకటించింది.ఈసారి ఫలితాలపై అనేక సందేహాలు తలెత్తడంతో విద్యార్థులు భారీగా రివాల్యుయేషన్, రీకౌంటింగ్ కు దరఖాస్తు చేసుకున్నారు. మొత్తం 66,363 స్క్రిప్టులపై దరఖాస్తులు వచ్చాయి. వీటిలో 64,251 రీవాల్యుయేషన్, కాగా 2,112 రీకౌంటింగ్ దరఖాస్తులు ఉన్నాయనేది స్వయంగా విద్యాశాఖ విడుదల గణాంకాలు చెబుతున్నాయి. ఈ స్క్రిప్టులలో 11,175 స్క్రిప్టుల్లో మార్కుల లోపాలు గుర్తించినట్లు తెలుస్తోంది. అంటే సుమారుగా 18% తేడాలు తేలాయి. మిగతా 55,188 స్క్రిప్టుల్లో ఎటువంటి మార్పులు రాలేదు.ఇటీవల వెలుగులోకి వచ్చిన ఒక ఉదాహరణ మరింత కలకలం రేపింది. ఓ విద్యార్థిని అన్ని సబ్జెక్టులలో 90కి పైగా మార్కులు సాధించగా, సోషల్ సబ్జెక్టులో కేవలం 23 మార్కులు రావడంతో ఆమె రీవాల్యుయేషన్ కు దరఖాస్తు చేసింది. రీవాల్యుయేషన్ ఫలితాలలో అదే సోషల్ సబ్జెక్టులో ఆమెకు 96 మార్కులు వచ్చాయి. ఆమె మొత్తం మార్కులు 575/600గా నమోదయ్యాయి. ఈ విషయం బయటకు రావడంతో, మిగతా విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన మొదలైంది. దీంతో రీవాల్యుయేషన్ కోసం ముందుకు వచ్చారు.

తేలిన లోపాలు ? విధాన పరమైన వైఫల్యాలు

రీవాల్యుయేషన్ ప్రక్రియలో గుర్తించిన లోపాలు:

టోటలింగ్ లోపాలు: మార్కుల మొత్తాన్ని తప్పుగా లెక్కించడం.

ఓఎంఆర్ లో మార్కుల నమోదు లోపం: స్క్రిప్ట్‌లో ఇచ్చిన మార్కులు ఓఎంఆర్ షీట్‌లో తప్పుగా మార్చిడి.

మార్కులు ఇవ్వకపోవడం: కొన్ని సరైన సమాధానాలకు మార్కులు ఇవ్వకపోవడం లేదా శూన్యంగా ఉండిపోవడం.

ఇన్ని లోపాలు ఉన్నా మూడు స్థాయిల పర్యవేక్షణ వ్యవస్థ, అసిస్టెంట్ ఎగ్జామినర్లు, స్పెషల్ అసిస్టెంట్లు , చీఫ్ ఎగ్జామినర్లు ? వాటిని గుర్తించడంలో విఫలమైంది. ఇది వ్యవస్థపై విశ్వాసాన్ని కుదిపేసింది.విద్యాశాఖ ఈ సందర్భాన్ని శిక్షణగా తీసుకుని, ముందుకు ఈ లోపాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటోంది. 2026 నుండి నిర్వహించనున్న ఈ పరీక్షలలో ఓఎంఆర్ డిజైన్ మార్చడం, మూడు స్థాయిల పర్యవేక్షణను మరింత కఠినతరం చేయడం, తప్పుల పట్ల నిర్దాక్షిణ్యంగా వ్యవహరించడం వంటి చర్యలను తీసుకోవాలని నిర్ణయించింది.

# న్యూయార్క్ లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు.

**తెలంగాణ మరింతగా అభివృద్ధి చెందాలని ఎన్ఆర్ఐల ఆకాంక్ష.**
**నైటా ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ వేడుకలు, బాలోత్సవ్.**
**ఆకట్టుకున్న పిల్లల టాలెంట్ షో, మ్యూజికల్ నైట్.**

అమెరికా వాణిజ్య రాజధాని న్యూయార్క్ లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. న్యూయార్క్ తెలంగాణ తెలుగు అసోసియేషన్ (నైటా) ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవతరణ వేడుకలతో పాటు బాలోత్సవ్ ను నిర్వహించారు. బెత్ పేజ్ కమ్యూనిటీ సెంటర్ లో జరిగిన ఈ ఉత్సవాలకు న్యూయార్క్ మెట్రో ప్రాంతంలో నివసించే తెలుగు ప్రవాసులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

నైటా అధ్యక్షురాలు వాణి అనుగు, కార్యవర్గసభ్యులు మంచి ఏర్పాట్లు చేయటంలో వేడుకలు చాలా ఉత్సాహంగా జరిగాయి. అభివృద్ధి పథంలో పయనిస్తున్న తెలంగాణ మరింత ఎదగాలని




సమావేశంలో మాట్లాడిన పలువురు ఎన్ఆర్ఐలు ఆకాంక్షించారు.

సింగర్స్ సృష్టి చిల్ల, వందేమాతరం తరంగ్ తమ ఆటపాటలతో ఉత్సవాలకు మరింత ఊపును తెచ్చారు. బాలోత్సవ్ లో భాగంగా ప్రవాసుల పిల్లలు తమ స్కిల్స్, టాలెంట్ షోతో ఆకట్టుకోవటంతో పాటు ఆడిపాడి అల్లరి చేశారు. నృత్యాలు, పాటలు, మ్యాజిక్ షో, మిమిక్రీ ఇలా పలు రకాల పోటీలు ఉత్సవాలకు ఆకర్షణగా నిలిచాయి. విజేతలకు నైటా తరపున బహుమతులు అందించారు.కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, ఎన్నారై పైళ్ల మల్లారెడ్డి, నైటా వైస్ ప్రెసిడెంట్ రవీందర్ కోడెల, సెక్రటరీ హరిచరణ్ బొబ్బిలి, ట్రెజరర్ నరోత్తం రెడ్డి బీసం, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ డాక్టర్ రాజేందర్ రెడ్డి జిన్నా, లక్ష్మణ్ రెడ్డి అనుగు, అడ్వైజరీ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మండలిలో రాష్ట్ర అవతరణ ఉత్సవాలు

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు విజయశాంతి, అద్దంకి దయాకర్, అమిర్ అలీ ఖాన్ , అంజిరెడ్డి, దయనంద్, తక్కెళ్ళపల్లి రవిందర్ రావు, వాణీదేవి, తెలంగాణ లేజిస్లేచర్ సెక్రెటరీ డా' నరసింహా చార్యులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవింగ్ స్కూల్స్ దందా

నల్గొండ, జూన్ 2, (

కారు అంటే ప్రతి ఒక్కరికి నడపాలని ఉంటుంది. అందుకే ఉద్యోగులు, యువత, గృహిణులు డ్రైవింగ్ నేర్చుకునేందుకు ఆసక్తి కనబరుస్తుంటారు. దీన్ని అదునుగా చూసుకొని నల్లగొండ జిల్లాలో డ్రైవింగ్ శిక్షణా కేంద్రాలు రెచ్చిపోతున్నాయి. ఇష్టానుసారం ఫీజులు వసూలు చేస్తున్నారు. డ్రైవింగ్ నేర్పిస్తే రూ.4 వేలు నుంచి రూ.5 వేలు వసూలు చేస్తున్నారు. లైసెన్స్ ఇప్పిస్తామని చెప్పి అదనంగా మరో రూ.3 వేలు నుంచి రూ.4 వేలు వరకు వసూలు చేస్తున్నారు. వాస్తవంగా చెప్పాలంటే లైసెన్స్ ఇచ్చే అధికారం శిక్షణ కేంద్రాలకు లేదు. ఆర్టీఏ కార్యాలయంలో పెట్టే పరీక్షలో ఇబ్బంది లేకుండా ఉండేందుకు తామే ఇప్పిస్తామంటూ నిబంధనలకు విరుద్ధంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. ప్రస్తుతం నల్లగొండ జిల్లాలో ఉన్న అన్ని డ్రైవింగ్ స్కూళ్లలో ఇదే తంతు జరుగుతుంది.డ్రైవింగ్ స్కూళ్లలో చేరేవారికి 20 రోజు లు వివిధ రకాల అంశాల్లో శిక్షణ ఇవ్వాలి. మొదట సి మ్యులేట్ప నేర్పించడంతో పాటు తరగతిలో పాఠాలు బోధించాలి. చివరి దశలో మాత్రమే వాహనంలో కూర్చోబెట్టి ప్రాక్టికల్ శిక్షణ ఇస్తారు. కానీ జిల్లాలో చాలా శిక్షణ కేంద్రాల్లో ఇవేమీ పాటించట్లేదు. వారం నుంచి 10 రోజుల పాటు రహదారులపై స్టీరింగ్ అప్పగించి తిప్పుతున్నారు. చాలా తక్కువ సమయంలో ఎక్కువ మందికి నేర్పిస్తున్నారు.ఆర్టీఏ కార్యాలయంలో ఎలాంటి పరీక్ష పెట్టకుండా డబ్బులకు ఆశపడి లైసెన్సు ఇప్పిస్తున్నారు. శిక్షణ ఇచ్చే ముందు రవాణా శాఖ అనుమతి కలిగిన రిజిస్టర్డు నంబరు వాహనాన్ని వినియోగించాలి. కానీ చాలా చోట్ల ఫిట్నెస్ లేని వాటిని రోడ్డెక్కిస్తున్నారు. నంబరు ప్లేట్ లేనివి, కాలపరిమితి తీరిన వాటిపై శిక్షణ ఇస్తున్నారు. ఒకే వాహనానికి అనుమతి ఉంటే రెండు, మూడు కార్లకు బోర్డులు పెట్టి శిక్షణ ఇస్తున్నారు.కరోనా తర్వాత ప్రైవేట్ వాహనాల వినియోగం అధికమైంది. కార్ల అమ్మకాలు భారీగా పెరిగా యి. ఇటీవలె కాలంలో ఆడా, మగ తేడా లేకుండా డ్రైవింగ్ నేర్చుకుంటున్నారు. దీన్ని ఆసరాగా చేసుకొని శిక్షణ కేంద్రాల నిర్వాహకులు వ్యవహరిస్తున్నారు.పూర్తి స్థాయిలో నడవడం నేర్పకుం డానే, భద్రతా సూచికలపై అవగాహన కల్పించకుండానే లైసెన్సు ఇప్పిస్తున్నారు. వాహనాన్ని ఎలా నడపాలని మాత్రమే చెబుతూ రహదారి నిబంధనలపై పూర్తి స్థాయిలో చెప్పట్లేదు. ఈ కారణంగా ఇటీవల కాలంలో రహదారి ప్రమాదాలు పెరుగుతున్నాయి.అనుమతి పొందిన డ్రైవింగ్ స్కూళ్లలో శిక్షణ ఎలా ఇస్తున్నారు. డ్రైవింగ్కు వినియోగిస్తున్న వాహనాల స్థితి, ఫీజుల తీరుపై రవాణా శాఖ అధికారులు నిఘా పెట్టాలి. జిల్లాలో ఎక్కడా ఇలాంటి తనిఖీలు జరగడం లేదు. దీంతో శిక్షణ ఇస్తున్నవారు విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారు. రికార్డుల్లో పేర్కొన్న నంబరు కలిగిన వాహనం రోడ్లపై కనిపించదు. శిక్షణ కేంద్రాలను ఆన్లైన్ చేయకపోవడం నియంత్రనణ చేయడం లేదు.కొన్ని డ్రైవింగ్ స్కూళ్లలో అనుమతి గడువు దాటినా శిక్షణలు ఇస్తున్నారు. రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో కీలకమైన డ్రైవింగ్ శిక్షణపై పర్యవేక్షణ పెంచాల్సిన అవసరం ఉందని నిపుణులు తెలుపుతున్నారు. డ్రైవింగ్ స్కూళ్లలో శిక్షణ, వినియోగిస్తున్న వాహనాల స్థితి, ఫీజుల తీరుపై రవాణా శాఖ అధికారులు తనిఖీలు చేపట్టాలి.డ్రైవింగ్ నేర్పిస్తున్న వాహనం ఎన్ని కిలోమీటర్లు తిరిగిందో పరిశీలించడం లేదు. రికార్డుల్లో పేర్కొన్న నంబరు కలిగిన వాహనం రోడ్లపై కనిపించదు. కొన్ని స్కూళ్లకు అనుమతి గడువు దాటినా శిక్షణలు ఇస్తున్నారు. ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో కీలకమైన డ్రైవింగ్ శిక్షణపై పర్యవేక్షణ పెంచాల్సిన అవసరముంది.

# శ్రీ శైలం ప్రాజెక్టుకు పొంచి ఉన్న ప్రమాదం

కర్నూలు, జూన్ 2,

తెలుగు రాష్ట్రాలకు కీలకమైన శ్రీశైలం డ్యామ్‌కు పెద్ద ప్రమాదం పొంచి ఉందని నిపుణులు చెబుతున్నారు. గతంలోనే పలు నిపుణుల బృందాలు, ప్యానళ్లు, కమిటీలు డ్యామ్‌ను పరిశీలించాయి. శ్రీశైలం ప్రాజెక్టు గేట్ల నుంచి నీరు కిందపడే ప్రాంతంలో భారీ గుంత ఏర్పడి.. అది అంతకంతకూ పెరిగి పునాదులు బయటపడే వరకు వెళ్లింది అంటున్నారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ శ్రీశైలం డ్యామ్ దుస్థితిపై గతంలోనే ఆందోళన వ్యక్తం చేసింది. అసలు శ్రీశైలం డ్యామ్ ఎందుకు ప్రమాదంలో చిక్కుకుంది?.. ఎలా ఆ సమస్యను ఎలా పరిస్కరించాలనే చర్చ జరుగుతోంది. శ్రీశైలం ప్రాజెక్ట్ దగ్గర ప్లంజ్‌పూల్ గుంత పెద్దది కావడం వల్ల డ్యామ్‌కు ప్రమాదం పొంచి ఉందని నిపుణులు చెబుతున్నారు.డ్యామ్ దగ్గర నీరు భూమిని కోసుకుంటూ వెళ్లడంతో.. డ్యామ్ అడుగు భాగానికి కూడా ఆ గుంత వ్యాపిస్తుందని.. దాని వల్ల డ్యామ్ పునాదులకు ప్రమాదం జరిగే అవకాశం ఉందంటున్నారు. ఇలా శ్రీశైలం ప్రాజెక్టుకు పెద్ద ప్రమాదం పొంచి ఉందని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చెబుతోంది. శ్రీశైలం డ్యామ్ స్పిల్‌వే నుంచి గేట్లు ఎత్తి నీళ్లు కిందకు వదిలిన సమయంలో.. ఎత్తైన ప్రదేశం నుంచి నీళ్లు నేలపై పడితే గుంతలా ఏర్పడుతుంది. ఇప్పుడు శ్రీశైలం ప్రాజెక్ట్ దగ్గర కూడా అదే జరుగుతోంది.. శ్రీశైలం డ్యామ్ గేట్లు తెరిచన సమయంలో నీళ్లు పడిన చోట భూమిపై గుంత ఏర్పడి ప్రాజెక్ట్ పునాదుల వరకు వెళుతోంది.. దానిని ప్లంజ్ పూల్ అంటారు. అలా నీళ్లు పడటంతో రివర్ బెడ్‌ను కోసేస్తోంది.. ఆ క్రమంలో గుంత పెద్దదిగగా మరుతుంది. అక్కడ గుంత చాలా లోతు ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.వాస్తవానికి 1980లోనే ఈ సమస్య ఉందని గుర్తించారు.. దాని కోసం యాప్రాన్‌ను రక్షణగా నిర్మించారు. అలాగే ఇబ్బందులు రాకుండా స్టీల్ సిలిండర్లను ఏర్పాటు చేశారు. ఈ ఏర్పాటుతో ఎత్తు నుంచి నీళ్లు కిందపడినా భూమి కొట్టుకుపోకుండా ఉంటుంది. కానీ 2009లో వరదలతో ఆ స్టీల్ సిలిండర్లు కూడా కొన్ని కొట్టుకుపోగా.. మరికొన్ని ధ్వంసం అయ్యాయి. ఆ గుంతను సెట్ చేయడానికి, అక్కడ మళ్లీ స్టీల్ సిలిండర్లు పెట్టడానికి, ఆ ప్లంజ్ పూల్ విస్తరించకుండా తక్షణ ఏర్పాట్లు చేయడానికి.. ఎడమ, కుడి వైపుల నది ప్రవాహం ఎక్కువగా వచ్చిన సమయంలో కొండచరియలు విరిగిపడకుండా, కోతకు గురికాకుండా ఏర్పాట్లు చేయాల్సి ఉంటుంది. గతంలో రిపేర్లకు రెండున్న కోట్లు అడిగితే రూ.40 లక్షలే ఇచ్చారని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చెబుతోంది. ప్లంజ్ పూల్ పూర్తిస్థాయిలో రీడిజైన్ చేయాలన్నారు. మోడ్రన్ జియో టెక్నికల్ ఎక్విప్‌మెంట్ ఉండాలని సూచించారు.. ఈ ఎక్విప్‌మెంట్ ఉంటే డ్యామ్‌కు ఇబ్బందులుంటే పసిగట్టి అలర్ట్ చేస్తుంది అంటున్నారు.గతంలోనే ఈ ప్లంజ్‌పూల్ గుంత వల్ల శ్రీశైలం డ్యామ్‌కు ఇబ్బంది ఉందని నిపుణుల బృందాలు హెచ్చరించాయి. అయితే ఇటీవల ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దీనిపై అధ్యయనం కోసం రూ.14 కోట్లు మంజూరు చేసింది అంటున్నారు. ప్రాజెక్టులోని ప్లంజ్‌పూల్ సమస్యపై అధ్యయనం చేయడానికి సీడబ్ల్యూపీఆర్‌సీకి అనుమతి ఇవ్వాలని ఇంజనీర్లు ప్రభుత్వానికి నివేదిక పంపారు. అలాగే ఇటీవల దీనిపై కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) సమావేశంలో చర్చించారు. తెలంగాణ అధికారులు వెంటనే అధ్యయనం చేయించాలని కోరారు.. ఏపీ ప్రభుత్వం త్వరగా నిర్ణయం తీసుకోవాలని బోర్డు సూచించింది. ప్రాజెక్టు ఇంజనీర్లు చంద్రబాబు ప్లంజ్‌పూల్ సమస్య, మరమ్మతుల గురించి వివరించారు. దీనిపై ఏపీ ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలని కేఆర్ఎంబీ సూచించింది. అయితే ఆ తర్వాత ఈ సమస్య పరిష్కారం దిశగా అడుగులుపడలేదు అంటున్నారు

నిండు కుండలా ప్రాజెక్టులు

భారీ వర్షాలతో కృష్ణమ్మ పరవళ్లు పెడుతోంది. ఎగువన కురుస్తున్న వర్షాల ప్రభావంతో?కృష్ణా బేసిన్ లోని ప్రాజెక్టులు జలకళను సంతరించుకుంటున్నాయి. జూరాల నిండుకుండలా ఉండగా? మరోవైపు శ్రీశైలం ప్రాజెక్టుకు వరద కొనసాగుతోంది.కొద్దిరోజులుగా ఏపీకి ఎగువన ఉన్న రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ ప్రభావంతో కృష్ణమ్మ పరుగులు మొదలయ్యాయి. బేసిన్ లో ఉన్న అన్ని ప్రాజెక్టులకు వరద ప్రవాహం కొనసాగుతోంది. ఈ క్రమంలో తెలంగాణ పరిధిలోని జూరాల నిండుకుండను తలపిస్తోంది. జూరాలతో పాటు సంకుశుల నుంచి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారుజూరాలకు వరద ప్రవాహం ఎక్కువగా ఉండటంతో? కొన్ని గేట్లు కొంత మేర పైకి ఎత్తిని నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. మరోవైపు జూరాల జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తిని కూడా ప్రారంభించారు. ప్రాజెక్ట్ కుడి, ఎడమ కాల్వలకు నీటిని విడుదల చేస్తున్నారు.ఇక జూరాల నుంచి కృష్ణమ్మ పరుగులు పెట్టడంతో.. శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతుంది. దీంతో డ్యామ్ లోని నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది ఉదయం రిపోర్ట్ ప్రకారం?. శ్రీశైలం జలాశయం నీటిమట్టం 826 దాటింది. నీటినిల్వ 46 టీఎంసీలకుగా నమోదైంది. ఎగువ నుంచి 55,999 క్యూసెక్కుల వరద వస్తుండగా?ఔట్ ఫ్లో 800 ఉంది. వరద ప్రవాహం కొనసాగుతున్న క్రమంలో? నీటినిల్వలు మరింత పెరిగే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.శ్రీశైలం పూర్తి స్ధాయి నీటి మట్టం 885 అడుగులుగా ఉంటుంది. ఫలితంగా శ్రీశైలం డ్యామ్ నిండడానికి మరికొన్ని రోజులు పడుతుంది. పూర్తిస్థాయిలో డ్యామ్ నిండాలంటే 885 అడుగులకు నీరు చేరాల్సి ఉంటుంది. పూర్తిస్థాయిలో నిండిన తర్వాత గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తారు. ఎగువ రాష్ట్రాల్లోనే కాకుండా ఏపీలోనూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో?. శ్రీశైలం ప్రాజెక్ట్ ఈసారి ముందుగానే నిండటం ఖాయంగానే కనిపిస్తోంది.మరోవైపు నాగార్జున సాగర్ లో పరిస్థితి చూస్తే ఇవాళ ఉదయం రిపోర్ట్ ప్రకారం నీటిమట్టం 512.4 గా ఉంది. ఇక 135.78 టీఎంసీల నీటి నిల్వ ఉంది. ఇన్ ఫ్లో 10,176 గా ఉండగా? 10,176 క్యూసెకుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.ఇక పులిచింతల ప్రాజెక్టు వద్ద పరిస్థితి చూస్తే?. 159.77 అడుగుల నీటిమట్టం ఉంది. 25.29 టీఎంసీల నీటి నిల్వ ఉంది.ఇన్ ఫ్లో నిల్ ఉండగా? ఔట్ ఫ్లో 300 క్యూసెక్కులుగా ఉంది. శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టులు పూర్తిస్థాయిలో నిండిన తర్వాత? గేట్లు ఎత్తితే పులిచింతలకు భారీగా వరద నీరు వచ్చి చేరే అవకాశం ఉంటుంది. మరోవైపు ప్రకాశం బ్యారేజీకి స్వల్పంగా వరద నీరు చేరుతోంది

# ఏపీలో బంగారం గనులు

కర్నూలు, జూన్ 2

ఆంధ్రప్రదేశ్‌లో ఖనిజాల అన్వేషణకు సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నోటిఫైడ్ ప్రైవేట్ ఏజెన్సీలను ఖనిజాన్వేషణకు ఆహ్వానిస్తున్నట్లు మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. రాష్ట్రంలో సున్నపురాయి, మాంగనీస్, బంగారం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. వీటిని ఉపయోగించుకుంటే పరిశ్రమలు అభివృద్ధి చెందుతాయంటున్నారు. విజయవాడలో కేంద్ర గనుల శాఖ, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించిన సదస్సులో ఖనిజాన్వేషణ, వెలికి తీయడం, వేలం సహా పలు కీలక అంశాలపై చర్చించారు. ప్రధానంగా ఖనిజ నిల్వల వెలికితీతపై చర్చ జరిగింది. మైనింగ్ ఆధారిత పరిశ్రమలకు ప్రభుత్వం సహకరిస్తుందని.. రాష్ట్రంలో ఖనిజాల అన్వేషణకు నోటిఫైడ్ ప్రైవేట్ ఏజెన్సీలను ఆహ్వానిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఖనిజాలను వాటిని ఉపయోగించుకుంటే పరిశ్రమల ముఖచిత్రం మారుతుందని వ్యాఖ్యానించారు.కేంద్ర గనుల శాఖ నిర్దేశించిన స్టేట్ మైనింగ్ రెడీనెస్ ఇండెక్స్‌లో ఏపీ మూడింట్లో ‘ఏ’ కేటగిరీలో నిలిచిందన్నారు మంత్రి కొల్లు రవీంద్ర. మైనింగ్ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేస్తే ఉద్యోగాలు వస్తాయని.. ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. అలాంటి వారికి ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని హామీ ఇచ్చారు. ఏపీలో ఖనిజాల అన్వేషణ, వాటిని వెలికితీయడంపై జీఎస్ఐ, ఐబీఎం, ఎంఈసీఎల్‌తో కలిసి సమావేశం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సదస్సులో గనుల శాఖ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఎంఈసీఎల్ డైరెక్టర్ పంకజ్ పాండే, జీఎస్ఐ డైరెక్టర్ సత్యనారాయణ మహాపాత్రో, ఐబీఎం కంప్ట్రోలర్ ఆఫ్ మైన్స్ శైలేంద్ర కుమార్‌లు పాల్గొన్నారు. ఎగువ సీలేరులో 1,350 మెగావాట్ల పంప్డ్ స్టోరేజి విద్యుత్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్నట్లు సీఎస్ విజయానంద్ తెలిపారు. ఏపీ జెన్‌కో ప్రాజెక్టులపై ఆయన అధికారులతో సమీక్షించారు. ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయాలని, శాఖల మధ్య సమన్వయం ఉండాలని ఆయన అన్నారు. అటవీ భూముల అనుమతుల కోసం చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే కమలపాడు, యాగంటి, రాజుపాలెం, అరవేటిపల్లి, గడికోత, దిన్నేపల్లి ప్రాంతాల్లో పీఎస్‌పీ ప్రాజెక్టులకు డీపీఆర్‌లు సిద్ధం చేయాలని ఆదేశించారు. గత ఆర్థిక సంవత్సరంలో జెన్‌కో విద్యుత్ ఉత్పత్తి 14 శాతం పెరిగిందన్నారు. రాష్ట్రంలో విద్యుత్ అవసరాలకు తగ్గట్టుగా వనరులను అభివృద్ధి చేయాలన్నారు. జెన్‌కో చేపట్టిన ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయాలని ఆయన అధికారులకు సూచించారు. 2027 జనవరి నాటికి పోలవరం హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు పూర్తవుతుందని జెన్‌కో ఎండీ కేవీఎన్ చక్రధర్‌బాబు తెలిపారు.

# ఒకేసారి 3 లక్షల మందికి లబ్ది

విజయవాడ, జూన్ 2

ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ కూటమి సర్కారు ఏర్పాటై.. మరికొన్ని రోజుల్లో ఏడాది పూర్తి కానుంది. 2024 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించని రేంజులో ఘన విజయం అందుకుంది ఎన్డీఏ కూటమి. మొత్తం 175 స్థానాలకు గానూ.. 164 చోట్ల టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారు. దీంతో తిరుగులేని మెజారిటీతో టీడీపీ కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. జూన్ 12వ తేదీన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్, మంత్రులుగా నారా లోకేష్ సహా కీలక నేతలు ప్రమాణ స్వీకారం చేశారు. అమరావతిలో జరిగిన ఆ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా హాజరయ్యారు. అయితే ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వం కొలువుదీరి వచ్చే జూన్ 12తో ఏడాది పూర్తి కానుంది. ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం భారీ శుభవార్త వినిపించనున్నట్లు వార్తలు వస్తున్నాయి.ఏపీలో ఎన్డీఏ కూటమి సర్కారు ఏడాది పాలన పూర్తైన సందర్భంగా కొత్తగా నిర్మించిన 3 లక్షల ఇళ్లను ప్రారంభించి.. గృహప్రవేశాలు చేయించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. ఇందుకు జూన్ 12వ తేదీని ముహూర్తంగా నిర్ణయించినట్లు సమాచారం. మూడు లక్షల మంది పేదలకు ఇళ్లను అందించి.. అదేరోజు వారితో గృహప్రవేశాలు చేయించేలా ప్లాన్ చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో జూన్ 12 వ తేదీ లోపు ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. మూడు లక్షల ఇళ్లల్లో ఇప్పటి వరకూ 1.70 లక్షలు పూర్తికాగా.. మరో 60 వేల ఇళ్లు తుది దశలో ఉన్నాయి. గడువులోగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేయించేందుకు ప్రభుత్వం అదనపు సాయం కూడా అందిస్తున్న విషయం తెలిసిందే.బీసీ, ఎస్సీ లబ్ధిదారులకు రూ.50 వేలు చొప్పున, ఎస్టీలకు రూ.75 వేలు చొప్పున ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసేందుకు సాయం అందిస్తున్నారు. గడువులోగా ఇంటి నిర్మాణాలను పూర్తి చేయించాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ (హౌసింగ్) అజయ్ జైన్ జిల్లా అధికారులకు పలు సూచనలు చేశారు. ఇళ్ల నిర్మాణాల ప్రగతిపై ప్రతిరోజూ జిల్లా కలెక్టర్లు, గృహ నిర్మాణ శాఖ అధికారులతో నిత్యం సమీక్షిస్తున్నారు. పనులను గడువులోగా పూర్తి చేసేలా సూచనలు, సలహాలు ఇస్తున్నారు.

# దేశంలో ఆదివాసీలపై కేంద్ర ప్రభుత్వ హత్యాకాండను తక్షణమే ఆపాలి

నర్సంపేట జూన్ 2కేంద్ర,ఛత్తిస్ ఘడ్ రాష్ట్ర ప్రభుత్వాలు ఆపరేషన్ కగారు పేరుతో ఆదివాసి, మావోయిస్టు పార్టీ నాయకులకులపై చేస్తున్న హత్య కాండలను వెంటనే నిలిపి వేయాలని సిపిఐ ఎంఎల్ కేంద్రకమిటి నాయకులు గుర్రం విజయ్ కుమార్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆరెల్లి కృష్ణ డిమాండ్ చేశారు. సిటిజన్ క్లబ్ ఆవరణలో బుర్ర ఆనంద్, మొగిలి ప్రతాపరెడ్డి మండల యుగంధర్ ల అధ్యక్షతన( ఆల్ ఇండియా కేత్ మజ్దూర్ కిసాన్ సభ) తెలంగాణ రైతు కూలీ సంఘం అనుబంధ,అఖిల భారత రైతు కూలి సంఘం, రైతు కూలీ సంఘం (ఆర్ సి ఎస్) సంఘాల సదస్సును నిర్వహించారు.ఈ సదస్సుకు ముఖ్య అతిథిలుగా హాజరైన వారు మాట్లాడుతూ,నాడు బ్రిటిష్ తెల్లదొరలు అటవీ ఖనిజ సంపద,వజ్రాలను, బంగారుగనులను సైతం బ్రిటిష్ వారు కొల్లగొడుతుంటే తిరుగబడ్డ చరిత్ర గిరిజనులకు ఉందన్నారు.నాడు బ్రిటిష్ వారి దాస్టికాన్ని కొమురం భీం, బీర్సా



ముండా, రాంజీ గోండు, అల్లూరి, ఆజాద్, భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లు ఎదిరించారని అన్నారు.వలస పాలనకు వ్యతిరేకంగా పోరాడుతూ,తుపాకి గుళ్ళకు గుండెలొడ్డి,ఉరిత్రాళ్లను గేలిచి ముద్దడిన చరిత్ర మనదని కొనియాడారు.మర తుపాకుల్ని మట్టి కరిపించి.ఆదివాసులను

గిరిజనులను చైతన్యపరుస్తూ, పోరుబాటల్లో ప్రజలు ఉవ్వెత్తున దుమికేలా రక్తాన్ని మరిగించి పోరాడనిదే దాస్య సుంకలాలను ఛేదించలేమని ప్రజలంతా ఉద్యమించేలా ప్రేరేపించిన పోరాట పటిమ మనదని అన్నారు.దోపిడి, పీడనలను తుద ముట్టించనిదే బానిస సంకెళ్లు తెంచలేమని ఉక్కు పిడికిళ్ళు బిగించి అక్రమ నిర్బంధాలను,అక్రమ కేసులను,జైలు గోడలను చేదించి సాధించుకున్న ఫలితంగ తెల్లదొరల నుండి నల్ల దొరల చేతుల్లోకి అధికారం బదిలీ అయ్యిందే తప్ప ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉండన్నారు.తెల్ల దొరలు పోయి నల్ల దొరల స్వాతంత్రం సిద్ధించిందని ప్రతి ఒక్కరికి కష్టాలు తీరాయని, దోపిడీ పోయిందని, స్వేచ్ఛగా జీవించవచ్చని, ప్రజాస్వామ్యం పరిడవిల్లపోతుందని గొప్పలు పలికారు.అవన్నీ నీటి మీది మూటలుగానే మారాయని ఏద్దేవా చేశారు.బడా బూర్జువా,బడా భూస్వామ్య, బడా నిరంకుశ పాలకులు,కార్పొరేట్లకు ఈ దేశాన్ని కుళ్ళు గుత్తగా అమ్మడం మొదలుపెట్టారని,పీడితులను, తాడితులను నిరంతరం దోపిడీ చేస్తున్నారని విమర్శించారు.ఒక మనిషిని వేరొక మనిషి, ఒక తెగను మరొక తెగ,ఒక జాతిని వేరొక జాతి,ఒక సమూహం మరొక సమూహాన్ని తుదముట్టించే చర్యలకు తెగబడుతున్నారని,కులం, మతం వికృత రూపం దాల్చి, దేశంలోని కులాల మధ్య కుంపట్లను రగిలి, మత విద్వేషాలు రెచ్చగొడుతూ, ఫాసిజం రూపంలో విజృంభిస్తుందని విమర్శించారు.నేడు దేశంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అధికారాన్ని అడ్డుపెట్టుకొని దేశాన్ని మొత్తం కుళ్ళు గుత్తగా దొంగిలిస్తున్నారన్నారు.స్వదేశీ పేరుతో విదేశీ సంస్థలతో చేతులు కలిపి దేశ సంపదను మొత్తం స్వాహా చేస్తున్నారని అన్నారు.నాడు బ్రిటిష్ వారు చేసిన దోపిడీ పద్ధతులను,

ఎత్తుగడలనే నేడు బిజెపి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయన్నారు.విభజించు పాలించు ద్వందనీతిని అవలంబిస్తున్నాయని,దేశంలోని ఆదివాసీల పైన, గిరిజనుల పైన, ఇతర నిరుపేదల పైన ముఖ్యంగా మధ్యభారతంలోని ఆదివాసీల పైన మారణకాండను,మోడీ - షా ప్రభుత్వం కొనసాగిస్తున్నదన్నారు.ముఖ్యంగా ఆదివాసీలను అడవుల నుండి కాళీ చేయించేందుకు పూనుకుంటున్నాయని విమర్శించారు.అక్కడ జీవిస్తున్న ఆదివాసి, గిరిజన గ్రామాలను తగులబెడుతూ,వారందరినీ బేస్ క్యాంపులలో బందీలుగా నిర్బంధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సాల్వాజుడు ఆపరేషన్ కాగార్ పేరిట ఆదివాసి జాతి హననానికి బిజెపికి చెందిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకుంటున్నాయని విమర్శించారు.క్రూరమైన హత్యాకాండకు తెగబడుతున్నాయని అసహనం వ్యక్త పరిచారు.చత్తీస్గడ్ రాష్ట్రంలో ఆదివాసీలను ఎన్కొంటర్ల పేరిట హత్య చేస్తసున్నారని,ఆదివాసి జాతిని స్వదేశీ, విదేశీ కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం హతమారుస్తూ,ఎత్తుగడలనే నేడు బిజెపి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయన్నారు.విభజించు పాలించు ద్వందనీతిని అవలంబిస్తున్నాయని,దేశంలోని ఆదివాసీల పైన, గిరిజనుల పైన, ఇతర నిరుపేదల పైన ముఖ్యంగా మధ్యభారతంలోని ఆదివాసీల పైన మారణకాండను,మోడీ - షా ప్రభుత్వం కొనసాగిస్తున్నదన్నారు.ముఖ్యంగా ఆదివాసీలను అడవుల నుండి కాళీ చేయించేందుకు పూనుకుంటున్నాయని విమర్శించారు.అక్కడ జీవిస్తున్న ఆదివాసి, గిరిజన గ్రామాలను తగులబెడుతూ,వారందరినీ బేస్ క్యాంపులలో బందీలుగా నిర్బంధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సాల్వాజుడు ఆపరేషన్ కాగార్ పేరిట ఆదివాసి జాతి హననానికి బిజెపికి చెందిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకుంటున్నాయని విమర్శించారు.క్రూరమైన హత్యాకాండకు తెగబడుతున్నాయని అసహనం వ్యక్త పరిచారు.చత్తీస్గడ్ రాష్ట్రంలో ఆదివాసీలను ఎన్కొంటర్ల పేరిట హత్య చేస్తసున్నారని,ఆదివాసి జాతిని స్వదేశీ, విదేశీ కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం హతమారుస్తూ,2025 మే 21వ తేదీన జరిగిన బూటకపు ఎన్కొంటర్లో మావోయిస్టు పార్టీ జనరల్ సెక్రెటరీ నంబాల కేశవరావు మరొక 26 మందినీ పట్టుకొని చిత్రహింసల గురిచేసి క్రూరమైన హత్యాకాండకు పాల్పడి,వారి శవాలను బంధుమిత్రులకు అప్పచెప్పకుండా చేసిన చరిత్ర బిజెపి పార్టీకి మిగులుతుందని విమర్శించారు.కనీస పాటి మానవత్వాన్ని పాటించకుండా,బూడిదను సైతం కుటుంబాలకు చెందకుండ చేసిన దారుణ సంఘటనలకు పాలకులు పాలుపడుతూ, నరమేధాన్ని బిజెపి ప్రభుత్వం కొనసాగిస్తుందని అన్నారు. భారతదేశంలోని అన్ని రాజకీయ పార్టీలు,ప్రజా సంఘాలు మేధావులు, ఉద్యమకారులు, ఆలోచనపరులు తీవ్రంగా ఈ సంఘటనలను ఖండిస్తూ, ముందుకు రావాలని కోరుతూ,దీనిని ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకొని మానవ హక్కుల ఉల్లంఘన కింద పౌర హక్కుల ఖననం కింద ప్రత్యేక విచారణ చేపట్టి మోడీ-షా లను దోశులుగా విచారించి,శాంతిని నెలకొల్పే దిశగా చర్యలు చేపట్టాలని అన్నారు.వేల సంవత్సరాలుగా అక్కడే పుట్టి అక్కడే జీవనం సాగిస్తున్న ఆదివాసీలను హత్య చేయడాన్ని సుప్రీంకోర్టు సుమోటో కేసుగా చేపట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను విచారించి ఈ మారణకాండను ఆపాలని డిమాండ్ చేశారు.ఆదివాసి ప్రజలు జల్, జంగిల్, జమీన్ కోసం ఉద్యమిస్తున్నారని,వారు ఈ దేశ సంపదను కాపాడుతున్నారని అన్నారు.బ్రిటిష్ కాలంలో బదలాయించిన అధికారాన్ని చేతబట్టిన బడా బూర్జువా, బడా భూస్వామ్య, బడా నిరంకుశ పాలకులు కార్పొరేట్లతో, మల్టీ నేషనల్ కంపెనీలతో, ఆధాని, అంబానీలతో చేతులు కలిపి ఈ మూలవాసులైన ఆదివాసీలను, గిరిజనులను నిరుపేదలను చంపుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.ఖనిజ సంపదలను దోచుకుంటుంన్నందుకు ప్రశ్నించే గొంతులను నొక్కడంతో పాటు,ఉక్కు పాదం మోపుతున్నదని అన్నారు.మేధావులను, ఉద్యమకారులను,ప్రగతిశీల శక్తులను కిరాయి గుండాల చేత చంపిస్తూ,మణిపూర్ అస్సాం, పంజాబ్ ,కాశ్మీర్ తదితర రాష్ట్రాలలో మతాలను రెచ్చగొట్టి అంతులేని హత్యాకాండ కు పూనుకుంటున్నదన్నారు.దేశాన్ని కొల్లగొడుతూ,అడవిని, అడవిలోని సహజ సంపదలను రక్షించుకునేందుకు సాగిస్తున్న ఆదివాసీలకు,ఉద్యమాలకు ప్రతి ఒక్క పౌరుడు బాసటగా నిలబడాల్సిన తరుణం ఆసన్నం అయిందన్నారు. మధ్య భారతంలోని ఖనిజాలను మైనింగ్ పేరుతో, ఓపెన్ కాస్ట్ పేరుతో , విమానాశ్రమాల పేరుతో, పర్యాటక కేంద్రాల పేరుతో, ఆదివాసీ సమూహాలను అడవుల నుండి, గూడాల నుండి గెంటివేసే విధానాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్నాయని.బడా కార్పొరేట్ సంస్థల నుండి అడవులలోని అపారమైన సహజ సంపదలను,ఖనిజ నిక్షేపాలను, వనరులను ఈ దేశ ప్రజలే అనుభవించే హక్కు ఉన్నప్పటికీ,పోరాడుతున్న అడవి బిడ్డలపై ఉక్కు పాదం మోపుతున్నాయన్నారు.ఆదివాసీల పోరాటాల మూలంగా షెడ్యూల్ 5 షెడ్యూల్ 6 లో వారి రక్షణ కోసం ఎన్నో చట్టాలను అవకాశాలను కల్పించిన రాజ్యాంగం హక్కులను కూడా కాలరాస్తుండన్నారు. ఆదివాసీల హక్కులకు విఘాతం కలిగించేలా నిర్ణయాలు తీసుకుంటున్నాయి.1/70 చట్టం, పేసా, అటవీ హక్కుల చట్టం 2006, ఆదివాసుల గూడాలలో ఆదివాసులదే అధికారం అమలుకై రెండు వందల సంవత్సరాల పైగా ఆదివాసులు ఉద్యమిస్తున్నారని, ఆదివాసులు జీవిస్తున్న అటవీ ప్రాంతాలలో చట్టాలకు పూర్తి విరుద్ధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర నిర్బంధాన్ని అమలు చేస్తున్నాయన్నారు.పంజాబ్, ఢిల్లీ, రాజస్థాన్ తదితర రైతులపై నిర్బంధాన్ని మోపి రైతు వ్యతిరేక చట్టాలను ముందుకు తెచ్చాయని, కార్మికుల ఐక్యతను చీల్చి నీరుగార్చేందుకు వారి శ్రమను దోపిడీ చేసేందుకు 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా తెచ్చి,రైతులు, కార్మికులు, ప్రజలు ఆదివాసీలు జీవించే సాధారణ జీవితాలను సైతం కాలరాస్తున్నాయని విమర్శించారు.పాలకులు అధికారం చేపట్టి ముందు ప్రమాణం చేసిన రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని అన్నారు.రాజ్యాంగాన్ని పూర్తిగా ఉల్లంఘిస్తూ, ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు.దేశాన్ని వల్లకాడుగా చేసేందుకు పూనుకుంటున్నారని ఏద్దేవా చేశారు.నేడు మధ్యభారతంలో ప్రత్యేకించి చత్తీస్గడ్ రాష్ట్రంలో ఆదివాసుల మీద పెద్ద ఎత్తున అణచివేత,నిర్బంధం హత్యాకాండలకు తెగబడుతున్నారని,ఆపరేషన్ కగారు పేరిట సాగుతున్న ఆదివాసి జాతి హననానికి పూనుకుంటుందనితెలిపారు. ఇలాంటి పాలకవర్గాల నీతి బాహ్యమైన, దుర్మార్గమైన చర్యలను, కుట్రలను ప్రతి ఒక్క పౌరుడు ఖండించాలని అన్నారు.మధ్యభారతంలో స్వేచ్ఛ సౌభ్రాతుత్వం, లౌకికవాదం, దోపిడీ, పీడనలు లేకుండా ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు రాజకీయ పార్టీలు ప్రగతిశీల శక్తులు ముక్తకంఠంతో ఖండించాలని కోరుతున్నామన్నారు.నక్సల్బరీశ్రీకాకుళం, గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాల మూలంగా ఆదివాసులకు, పేదలకు లక్షలాది ఎకరాల భూమిని సాధించిపెట్టిన ఘనత విప్లవకారులదేనని వివరించారు.దున్నేవాడికే భూమి నినాదంగా కర్తవ్యాన్ని చేపట్టి వ్యవసాయక విప్లవాన్ని నికార్సుగా చేసుకుని ఈ దేశం నూతన ప్రజాస్వామ్య విప్లవాన్ని విజయవంతం చేసేందుకు విప్లవ పార్టీలు నడుము కట్టాయని,దేశంలో విప్లవకారులు,నక్సలైట్ అన్న పదం లేకుండా చేస్తానని మోడీ- షాలు ప్రతినబూనుతున్నారని విమర్శించారు.నాడు బ్రిటిష్ దొరల పోకడను,నేడు మతఛాందసవాదులైన మోడీ- షాలు అనుసరిస్తున్నారని అన్నారు.రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతూ,సర్వమత సమ్మేళనం అంటూ జీవించే హక్కును, ప్రశ్నించే హక్కును కాలరాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విధానాలను మేధావులు, ప్రజాస్వామ్యవాదులు, విద్యార్థులు, యువజనులు, రైతులు, కార్మికులు ప్రతిఘటించాలని పిలుపు నిచ్చారు.నాడు బ్రిటిష్ కాలంలో సైన్యాన్ని దించి ఆదివాసులను, గిరిజనులను తుద ముట్టించినట్లుగా నేడు మోడీ- షాలు స్వాతంత్ర దేశంలో ఆదివాసి గూడాల సమీపంలో లక్షలాదిమంది పోలీసులను, సరిహద్దు భద్రతా దళాలను దింపిందని విమర్శలు చేశారు.ఆదివాసి గూడాలా మధ్య క్యాంపులు పెట్టి ఆదివాసుల మనుగడ, వారి జీవితాన్ని అల్లకల్లోలం చేస్తున్నారని అన్నారు.అడుగడుగున సోదాలు, హత్యలు, దాడులు, వేధింపులు అక్రమ అరెస్టులు ఎన్కొంటర్ల పేరిట ఆదివాసులను చంపుతున్నరన్నారు.గత సంవత్సర కాలంగా వందలాది మంది ఆదివాసీలను సైనిక బలగాల చేత హత్యగవించడంతో పాటు,ఆదివాసి జాతి హననానికి పూనుకున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే తమ వైఖరిని మార్చుకోవాలని డిమాండ్ చేశారు.లేనియెడల దేశంలోని ప్రజాస్వామిక మేధావి, విద్యార్థి, ఉద్యోగుల నిరసనను ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు.కర్రెగుట్టలపై, మధ్య భారతంలో మోహరించిన కేంద్ర బలగాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సదస్సులో సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ చిన్న చంద్రన్న ప్రజా కవి గొట్టిముక్కుల యోచన, టి టి ఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి ఎండి మహబూబ్ అలీ, ఏఐఎఫ్ టి యు న్యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడం మల్లేశం, వెల్తురు సదానందం రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కామ్రేడ్ జనగాం కుమారస్వామి టీపిటిఎఫ్ రాష్ట్ర నాయకులు, కామ్రేడ్ మద్దెల సరళ పిఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు, కామ్రేడ్ ఈర్ల పైడి తెలంగాణ రైతు కూలి సంఘం రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.సదస్సు అనంతరం సిటిజన్ క్లబ్ నుండి అంబేద్కర్ సెంటర్ మీదుగా తెలంగాణ అమరవీరుల స్తూపం వరకు ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మూడు రైతుకూలీ సంఘాల నాయకులు,ప్రజా సంఘాల నాయకులు అరుణోదయ కళాకారులు టి సునీల్,రాజేందర్, పాపన్న ,రామచందర్ విక్రమ్ ఎలన్న, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖ సినీ నటుడు సోనూ సూద్

తిరుమల

కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామివారిని ప్రముఖ సినీ నటుడు సోను సూద్ దర్శించుకున్నారు. విఐపి విరామం సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా?.. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల మీడియాతో సోను మాట్లాడతూ? సిని పరిశ్రమలో అడుగుపెట్టి 25 ఏళ్లు పూర్తి చేసుకొని 26 ఏటా అడుగు పెట్టానని తెలిపారు. కళ్ళలగన్ లో నటించినట్లు తెలియజేశారు. కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అందరూ సంతోషంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. నూతన ప్రాజెక్ట్ నంబీ షూటింగ్ దశలో ఉందని?. ఈ సినిమాలో నటిస్తూ? దర్శకత్వం వహిస్తున్నట్లు తెలియజేశారు.

## తిరుమల శ్రీవారి సేవలో ప్రముఖులు

తిరుమల

తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. సంజయ్ మూర్తి కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా, మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి దుప్పల వెంకటరమణ, పల్లం రాజు మాజీ కేంద్రమంత్రి, నటుడు శుభలేఖ సుధాకర్,శాఖ శైలజ స్వామి వారికి జరిగే నైవేద్యం విరామం సమయంలో ఆలయం లోకి వెళ్లి మ్రొక్కులు చెల్లించుకున్నారు.

## తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గాంధీ భవన్ లో ఘనంగా వేడుకలు

హైదరాబాద్

టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సేవాదల్ చైర్మన్ జితేందర్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అనిల్ యాదవ్, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, అమిర్ అలీఖాన్, మాజీ ఎంపీ లు అంజన్ కుమార్ యాదవ్, వి.హనుమంతరావు, డీసీసీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ లు నూతి శ్రీకాంత్, మెట్టు సాయి కుమార్, అజ్మత్, కొత్వాల్, తహర్ బీన్ అహ్మదాని తదితరులు పాల్గొన్నారు.

# లోకేష్ కు పదోన్నతి... ఏకాభిప్రాయం సాధించిన టీడీపీ

కడప, జూన్ 2,

లోకేష్ పదోన్నతికి సంబంధించి ప్రజలతో పాటు పార్టీ శ్రేణుల్లో చర్చకు తెరలేపారు. లోకేష్ పై ప్రజలకు ఉన్న అభిప్రాయాన్ని, సానుకూలతలను తెలుసుకునే ప్రయత్నం చేశారు. అదే సమయంలో లోకేష్ పై ఉన్న అపోహలు, అప నమ్మకాలను పోయేలా సైతం సీనియర్లు, జూనియర్లతో మద్దతుగా మాట్లాడించారు. టీడీపీ అధినేత చంద్రబాబు రాజకీయ వ్యూహం పక్కా ఉంటుంది. పార్టీలో ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు దాని కోసం బలంగా చర్చ జరగాలని భావిస్తారు. ఏకాభిప్రాయానికి ఎక్కువ శాతం ప్రయత్నిస్తారు. అందుకు తగ్గట్టు సానుకూలత వచ్చిన తరువాతే నిర్ణయం తీసుకుంటారు. ఆది నుంచి అదే వ్యూహం. ఇప్పుడు లోకేష్ కు టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి విషయంలో సైతం అదే ఫార్ములాను అనుసరించారు. మహానాడు వేదికగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రకటన ఉంటుందని అంతా భావించారు. అనుకూల మీడియాలో సైతం దీనిపైనే పెద్ద ఎత్తున కథనాలు వచ్చాయి. వ్యతిరేక మీడియాలో సైతం ఇదే హైలెట్ అయ్యింది. కానీ అందరి అంచనాలను తెరదించుతూ..మహానాడులో అటువంటి ప్రకటన రాలేదు. దీంతో పార్టీ శ్రేణుల్లో నిరాశ వ్యక్తమైంది. అయితే ఈ విషయంలో చంద్రబాబు సక్సెస్ అయ్యారు. లోకేష్ పదోన్నతికి సంబంధించి ప్రజలతో పాటు పార్టీ శ్రేణుల్లో చర్చకు తెరలేపారు. లోకేష్ పై ప్రజలకు ఉన్న అభిప్రాయాన్ని, సానుకూలతలను తెలుసుకునే ప్రయత్నం చేశారు. అదే సమయంలో లోకేష్ పై ఉన్న అపోహలు, అప నమ్మకాలను పోయేలా సైతం సీనియర్లు, జూనియర్లతో మద్దతుగా మాట్లాడించారు. ఈసారి టీడీపీ మహానాడు అజెండా చూస్తే లోకేష్ ను ప్రొజెక్టు చేసేందుకు పక్కగా పనిచేసిందనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఎందుకంటే టీడీపీ భావి నాయకుడిగా లోకేష్ ను చూపించే ప్రయత్నం గట్టిగానే జరిగింది. యనమల రామక్రిష్ణుడు లాంటి సీనియర్ నేతలు పక్కకు వెళ్లిపోయారు. కింజరాపు రామ్మోహన్ నాయుడులాంటి నేతలు క్రియాశీలకంగా కనిపించారు. మహానాడు వేదికగా జూనియర్లకు ఈసారి మాట్లాడేందుకు అవకాశమిచ్చారు. అచ్చంగా చెప్పాలంటే లోకేష్ టీమ్ తోనే మాట్లాడించారన్న మాట. దాదాపు మాట్లాడిన వారంతా ఎన్టీఆర్, చంద్రబాబుతో పాటు లోకేష్ గురించి ప్రస్తావించారు. తద్వారా వారిద్దరి తరువాత టీడీపీ పగ్గాలు లోకేష్ కే అని తేలిపోయింది. ఈ విషయంలో చంద్రబాబు ఆలోచనకు తగ్గట్టుగానే మహానాడులో వ్యూహం ప్రకారం అంతా జరిగిపోయింది. అలా పూర్తి చేశారు కూడా.నాలుగు దశాబ్దాలుగా తెలుగుదేశం పార్టీని తన చేతిలో పెట్టుకున్నారు చంద్రబాబు. సగటు టీడీపీ కార్యకర్త అభిప్రాయం తెలుసు. వారి విషయంలో ఎలా వ్యవహరించాలో చంద్రబాబుకు తెలుసు. 1983 ఎన్నికల్లో కాంగ్రెస్



అభ్యర్థిగా పోటీచేసిన చంద్రబాబు టీడీపీ అభ్యర్థి చేతిలో ఓడిపోయారు. ఫలితాలు వచ్చిన కొద్దిరోజులకే టీడీపీలో చేరారు. కానీ 1985 మధ్యంతర ఎన్నికల్లో పోటీచేయలేదు. కేవలం టీడీపీ వ్యవహారాలు చూసుకుంటానని ఎన్టీఆర్ కు చెప్పారు. అది మొదలు సగటు టీడీపీ నాయకుడి నుంచి కార్యకర్త వరకూ అందరితో సంబంధాలు ఏర్పాటుచేసుకున్నారు. అనతికాలంలోనే పార్టీ యావత్ ను తన స్వాధీనంలోకి తెచ్చుకున్నారు. 1995లో టీడీపీలో సంక్షోభ సమయంలో ఎన్నెన్నో ప్రశ్నలు, చిక్కుముళ్లను అధిగమించారు చంద్రబాబు. పార్టీ ఎమ్మెల్యేలు, నేతలు, చివరికి నందమూరి కుటుంబసభ్యులు నందమూరి తారక రామారావును కాదని ..చంద్రబాబు వైపు మొగ్గుచూపారంటే పార్టీ శ్రేణుల్లో ఆయనపై అపార నమ్మకమే కారణం. అయితే దానిని వెన్నుపోటు అని..రాజకీయ దురాక్రమణ అని విశ్లేషకులు, ప్రత్యర్థులు రకరకాల పేర్లు పెట్టారు. కానీ ప్రజలు మాత్రం చంద్రబాబును ఆమోదించారు. పార్టీ శ్రేణులు మూడు దశాబ్దాల పాటు ఆయన నాయకత్వంలో పనిచేసిందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.ఇప్పుడు లోకేష్ సైతం పార్టీ శ్రేణుల్లో అదే ఆత్మస్థైర్యాన్ని నింపారు. లోకేష్ క్రియాశీలకం అయిన తరువాత తెలుగుదేశం పార్టీ శ్రేణుల బాగోగులు చూసుకుంటున్నారన్న నమ్మకం కుదిరింది. దశాబ్ద కాలం కిందట ఇదే టీడీపీ శ్రేణులకు సైతం లోకేష్ పై ఎంతమాత్రం నమ్మకం లేకుండా పోయింది. కానీ పదేళ్లలో అన్నిరకాల ఇబ్బందులను అధిగమించారు లోకేష్. సీనియర్ల నుంచి కూడా అభ్యంతరాలు తొలగిపోయాయి. వారు సైతం లోకేష్ కు జైకొట్టక తప్పని పరిస్థితి. అటు చంద్రబాబు సమకాలీకులైన సీనియర్ల వారసులు సైతం లోకేష్ టీమ్ లోకి వస్తున్నారు. లోకేష్ వచ్చిన తరువాత టీడీపీ కార్యకర్తలు తలెత్తుకొని తిరుగుతున్నారని.. వారిని అన్నివిధాలా కాపాడుకోవడంలో సక్సెస్ అయ్యారని మహానాడు వేదికగా టీడీపీ నాయకులతోనే చెప్పించారు. లోకేష్ కు ఇప్పుడు వర్కింగ్ ప్రెసిడెంట్ ఇవ్వకపోవచ్చు కానీ..భవిష్యత్ లో పార్టీ పగ్గాలు ఆయనేవనని మాత్రం స్పష్టమైన సంకేతాలు పంపగలిగారు.

## వారి ఆశయ సాధనకు మా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి మంత్రి శ్రీధర్ బాబు

కరీంనగర్

కరీంనగర్ లో అమర వీరుల స్థూపం వద్ద తెలంగాణ అమరవీరులకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుభకార్యం తలపెట్టేటప్పుడు దేవుడిని... తెలంగాణ రాష్ట్రం సంబురాలప్పుడూ అమరుల త్యాగాలను స్మరించుకోవడం మన ధర్మం. అది వారి త్యాగానికి మనం ఇచ్చే గొప్ప గౌరవమని అన్నారు.జై తెలంగాణ ఇది నినాదం కాదు. యావత్తు తెలంగాణ ప్రజల శ్వాస. అంతేకాదు.. అస్తిత్వం, ఆరాటం, పోరాటం, ఆత్మగౌరవం, చైతన్యం, భావోద్వేగం కూడా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అసువులు బాసిన త్యాగధనులకు వేల వేల వందనాలు.. అరవై ఏండ్ల తెలంగాణ అస్తిత్వ ఉద్యమాల్లో వారి పోరాటం, అమరం అజరామరం వారి త్యాగం వారి త్యాగ స్ఫూర్తి నిరూపమానమని అన్నారు.జీవితాన్ని త్యాగం చేయడమంటే మాటలు కాదు. అయినా ఏండ్ల తెలంగాణ కలను నిజం చేయడం కోసం వారు తమ తృణప్రాయంగా త్యజించారు.నావల్లనైనా తెలంగాణ రాష్ట్రం రావాలి" విద్యార్థి శ్రీకాంతాచారి, పోలీసు కానిస్టేబుల్ కిష్టయ్య, సిరిపురం యాదయ్య, వేణుగోపాల్, యాదిరెడ్డిలాంటి వందలమంది ప్రాణాలర్పించారు. తెలంగాణ ఉద్యమంలో బలిదానాలు చేసుకుంది కేవలం 459 మందే అని కేసీఆర్ ప్రభుత్వం



అధికారికంగా ప్రకటించింది. కానీ.. ఉవ్వెత్తున ఎగిసిపడ్డ ఉద్యమంలో 1200 మంది ఉద్యమకారులు ప్రాణాలు అర్పించారని ఉద్యమకారులు చెబుతున్నారు.అమరుల త్యాగఫలమే తెలంగాణ రాష్ట్రం.. విలువైన ప్రాణాలర్పించిన అమరుల త్యాగాలను ఉజ్వలంగా స్మరించుకోవాలి... బిడ్డలను కోల్పోయిన ఆ కుటుంబాలను రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంతప్పకుండా ఆదుకుంటుందని అన్నారు.తెలంగాణ అమర వీరుల స్ఫూర్తితో... వారి ఆశయ సాధనకు మా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుంది. వారు కలలు కన్న తెలంగాణ పునర్నిర్మాణానికి చిత్తశుద్ధితో కృషి చేస్తాం. వందలాది అమరుల త్యాగఫలం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం. వారి స్ఫూర్తి నిత్యం మదిలో మెదిలేలా... వీరుల త్యాగం భవిష్యత్ తరాలకు తెలిపేలా మా వంతుగా కృషి చేస్తామని అన్నారువ

==================================

# సూపర్ స్టార్ ఫ్యామిలీపై జగన్ పార్టీ దృష్టి



గుంటూరు, జూన్ 2, (

వైఎస్ జగన్మోహన్ రెడ్డిపోయిన చోటే వెతుక్కుంటున్నారా? తన నుంచి దూరమైన వర్గాలను దరి చేర్చుకునే పనిలో పడ్డారా? సినీ రంగంపై ఫోకస్ పెట్టారా? వచ్చే ఎన్నికల నాటికి సినీ పరిశ్రమను తనవైపు తిప్పుకోవాలని చూస్తున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. మొన్నటి ఎన్నికల్లో టీడీపీ కూటమి ఘన విజయం సాధించింది. సినీ పరిశ్రమ ఎంతగానో సంతోషించింది. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ జనసేన సంపూర్ణ విజయం సాధించడంతో సినీ ప్రముఖులు సైతం అభినందనలు తెలిపారు. అయితే సినీ పరిశ్రమ అంతా కూటమికి అండగా ఉందని భావించారు. కానీ మొన్నటి థియేటర్ల బంద్ నిర్ణయం వెనుక కుట్ర ఉందని.. పవన్ హరిహర వీరమల్లు చిత్రం అడ్డుకునేందుకేనని అనుమానాలు వ్యక్తమైన సంగతి తెలిసిందే. అయితే దీని వెనుక వైసీపీ హస్తం ఉందన్న అనుమానాలు కూడా ఉన్నాయి. దీంతో వైసీపీకి చిత్ర పరిశ్రమకు చెందిన మనుషుల మద్దతు ఉందని అర్థమవుతోంది.అల్లు అర్జున్ఎపిసోడ్ అందరికీ తెలిసిన విషయమే. పవన్ కళ్యాణ్ జనసేన కూటమిగా వెళ్లింది. టీడీపీ, బీజేపీలతో కలిసి ప్రయాణించింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ప్రత్యర్థిగా ప్రకటించింది. సరిగ్గా అటువంటి సమయంలోనే అల్లు అర్జున్ నంద్యాల వైసీపీ అభ్యర్థికి మద్దతు ఇచ్చారు. దీంతో కూటమికి వ్యతిరేకంగా ఆయన అభిమానులకు పిలుపునిచ్చినట్టు అయ్యింది. తద్వారా తాను కూటమికి వ్యతిరేకం అన్న సంకేతాలు ఇచ్చారు. ఎన్నికల ఫలితాల తరువాత, పుష్ప 2 విడుదల, ఆపై అల్లు అర్జున్ అరెస్టు సమయంలో సైతం వైసీపీ పూర్తిగా అల్లు అర్జున్ కు అండగా నిలిచింది. న్యాయ సహాయం అందించింది. తద్వారా అల్లు అర్జున్ రూపంలో తమకు మద్దతు ఉంటుందని ఒక అంచనాకు వచ్చింది.సూపర్ స్టార్ క్రిష్ణ విషయంలో వైఎస్సార్ కాంగ్రెస్ అధినేత జగన్ ప్రత్యేకంగా స్పందించారు. ఈ రోజు క్రిష్ణ జయంతి. ప్రముఖులంతా సంతాపం తెలిపారు. తండ్రి జయంతి సందర్భంగా మహేష్ బాబు నాన్నా అంటూ ప్రేమగా పిలుచుకున్నారు. ఏపీ సీఎం చంద్రబాబుతో పాటు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి సైతం నివాళులర్పించారు. నటుడిగా, దర్శకుడి, నిర్మాతగా ఎన్నో విజయవంతమైన చిత్రాలను ప్రేక్షకులకు అందించారు..సినీ ప్రియుల అభిమానాన్ని చూరగొన్న తెలుగు సినీ కథనాయకుడు, సాహస నిర్మాత జయంతి సందర్భంగా ఆయన సినీ రంగానికి, కళామతల్లికి అందించిన సేవలను స్మరించుకుంటూ నివాళి అర్పిస్తున్నా.. అంటూ ఏపీ సీఎం చంద్రబాబు సోషల్ మీడియాలో ఒక పోస్టు షేర్ చేశారు.అయితే మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి మాత్రం ఏమోషనల్ పోస్టు పెట్టారు. సినిమాల్లోనే కాదు..నిజ జీవితంలో కూడా సూపర్ స్టార్ క్రిష్ణ హీరోగా నిలిచారు. సినిమా రంగంలో ఆజాత శత్రువుగా పేరొందిన ఆయన టాలివుడ్ లో ఎన్నో ప్రయోగాలు చేసి సక్సెస్ అయ్యారు. నటుడిగా, నిర్మాతగా, దర్శకుడిగా, స్టూడియో అధినేతగా ఎన్నో బాధ్యతలు నిర్వర్తించారు. తెలుగుప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. అల్లూరి పేరు చెబితే మన మనసులో క్రిష్ణ మెదులుతారు. రాజకీయాల్లో కూడా రాణించారు. నిర్మాతలు, కార్మికుల కష్టాల్లో నిలిచి పెద్ద మనసును చాటుకున్నారు. నాన్నకు అత్యంత ఆప్తులైన క్రిష్ణగారి జయంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్నాను అంటూ సోషల్ మీడియాలో పోస్టుపెట్టారు. అయితే అప్పుడెప్పుడో క్రిష్ణ సోదరుడు ఘట్టమనేని ఆదిశేషగిరిరావుతో పాటు నివాళులర్పించిన ఫోటో షేర్ చేశారు. అయితే చాలా ఏళ్లు కిందటే జగన్ తో విభేదించి ఆదిశేషగిరిరావు టీడీపీలో చేరిపోయారు. అటు క్రిష్ణ అల్లుడు గల్లా జయదేవ్ కుటుంబమంతా టీడీపీలో ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో జగన్ పోస్టు చూస్తుంటే మాత్రం క్రిష్ణ కుటుంబానికి దగ్గరయ్యే ప్రయత్నాలు అన్నట్టు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి

ప్రజలంతా కలిసికట్టుగా పోరాడి సాధించుకున్న రాష్ట్రం 11 ఏళ్లు పూర్తి చేసుకుని 12వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈరోజు భూపాలపల్లి మంజూరునగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఎమ్మెల్యే జీఎస్సార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాధన పోరాటంలో ప్రాణాలు అర్పించిన అమరుల త్యాగాలను స్మరించుకున్నారు.

ఏళ్లకేళ్లుగా సాగిన తెలంగాణ ఉద్యమంలో పాలుపంచుకున్న కవులు, కళాకారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, మేధావులు, జర్నలిస్టులు, న్యాయవాదులు, కార్మికులు, కర్షకులు, మహిళలు, రాజకీయ పార్టీల నాయకులందరికీ ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు.తరువాత తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ రైజింగ్ నినాదంతో రాష్ట్ర ఆర్థికవృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని అక్కడున్న వారితో ఎమ్మెల్యే ప్రతిన బూనారు. అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచేలా సరికొత్త విధానాలతో.. భవిష్యత్తు ప్రణాళికలు రూపొందిస్తున్నదని ఎమ్మెల్యే అన్నారు.

# పచ్చదనం కరవవుతున్న ప్రకృతి వనాలు

మహబూబ్ నగర్, జూన్ 2,

బీఆర్ ఎస్ ప్రభుత్వం..అధికారులు, ప్రజలు, పాలకుల భాగస్వామ్యంతో ప్రతి మారుమూల ప్రాంతం, గిరిజన గూడెలలో సైతం పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు అయ్యాయని చెప్పవచ్చు. అంతేకాదు రహదారులు, ప్రభుత్వ, ప్రైవేటు యునిస్ట్యూషన్లో



మొక్కలు నాటడంలో ముందుకు వెళ్ళింది. ఈ కార్యక్రమం ఓ యజ్ఞంలా.. ప్రభుత్వ లక్ష్యంలో ప్రతి ఒక్కరు పాలు పంచుకున్నారు. గ్రామాలలో పచ్చదనం పెంచడం..ఆరోగ్యకర వాతావరణం లక్ష్యంగా పల్లె ప్రజలకు దూర ప్రాంతాలకు వెళ్ళకుంగా ఆ గ్రామములోనే పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలనే గత ప్రభుత్వం కంకణం కట్టుకుంది. అందుకు పల్లె ప్రకృతి వనం ఏర్పాటుకు ప్రతి గ్రామములో పచ్చదనం పెంచడం.. ఆరోగ్యకర వాతావరణం లక్ష్యంగా పల్లె ప్రజలకు దూర ప్రాంతాలకు వెళ్ళకుంగా ఆ గ్రామములో పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలనే గత ప్రభుత్వం కంకణం కట్టుకుంది.అందుకు పల్లె ప్రకృతి వనం ఏర్పాటుకు ప్రతి గ్రామములో ప్రభుత్వ స్థలం ఉన్న చోట, అసలు స్థలం లేని చోటకూడా దాతల సహాకారంతో కావాల్సిన స్థలాన్ని సేకరించి ప్రకృతి వనాలు ఏర్పాటు చేసింది . ఈస్థలాలలో ఆకర్శనీయమైన పూల మొక్కలు, ఫలాలు, నీడను అందించే మొక్కలు, భవిష్యత్లో ఆర్థికమూలాలు అందించే ఎర్రచందనం, టేకు, ఆయుర్వేద మూళికలు సంబందించి మొక్కలు, వాకింగ్ చేయడానికి రెలింగ్ మార్గం, కూర్చోడానికి సిమెంట్ బెంచీలు, గుర్తు పట్టుకోవడానికి దిక్సూచి బోర్డులను రూ. లక్షలు వెచ్చించి నందనవనాలుగా 'పల్లె ప్రకృతి వనాలను రూపొందించింది అప్పటి ప్రభుత్వం.అంతేకాకుండా ఈ మొక్కలను సంవరక్షణ భాద్యతలో కూడా గ్రామ పంచాయతీ, అధికారులు సామూహికంగా పాలుపంచుకుంది. అందుకోసం గ్రామ పంచాయతీ ఆద్వర్యంలో 15వ, ఆర్థిక సంఘం నిధులు, పల్లె ప్రకృతి వనాల నిర్వహణ నిధులు, జీపీ నిధులలో అవసరమైనప్పుడల్లా వెచ్చించి ప్రకృతి వనాల సంవరక్షణ, కోసం మొక్కల కోనుగోలుతో పాటు నాటిన మొక్కలకు ట్యాంకర్ల ద్వారా నీటిని అందించడం, చుట్టు పెన్సింగ్ ఏర్పాటు చేశారనాటి ప్రభుత్వం హాయంలో పల్లె ప్రకృతి వనాలకు సరిపడనిధులు, మొక్కలు ఏర్పాటు, పోషణ కోసం శ్రమ ఈపథకం ప్రారంభం నుంచి అన్ని పుస్కలంగా సమకూరాయి. అయితే పల్లె ప్రకృతి వనాల నిర్వహణ కోసం మండలంలోని 29 గ్రామాలలో ఉపాధిహామీ పథకం కింద కూలీలకు రూ. 35.92 లక్షలు, అలాగే మెటీరియల్ వరక్స్ కోసం రూ. 22.07లక్షలు ఖర్చు చేసింది అప్పటి ప్రభుత్వం.అంతేకాకుండా ఆయా పల్లె వనాలలో సుమారు 53వేల మొక్కలు నాటగా పచ్చని పల్లెలకు చూడ ముచ్చడగా నిలిచాయి ఈ పల్లె వనాలు. నేడు నిధులు లేక కనీసం పోషణ, పట్టింపు లేక పోయింది.ఒక ప్రభుత్వం ఓపథకాన్ని తీసుకువస్తే ఏ ప్రభుత్వం వచ్చినా తీసి వేయకుండా కొనసాగుతుంటాయో ఈ పల్లె ప్రకృతి వనాల సంవరక్షణ కోసం దీర్ఘకాలిక ప్రణాళికలకు లేక పోవడంతో గ్రామాలలోనే కాదు పట్టణాలలో ప్రకృతి వనాలు 'మసక' బారుతున్నాయని చెప్పవచ్చు. దీంతో లక్షలు వెచ్చించి తెచ్చిన మొక్కలకు నీళ్ళు పోషణ లేక ఎండి పోవడం.. పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి చిట్టడివిగా మారడం..కొన్ని గ్రామాలలో ప్రకృతి ఆనవాలు లేకుండా పోయాయి. అంతేకాకుండా ఏపుగా ఉన్న చెట్లను పార, గొడ్డలి కాముల కోసం చెట్లను మొండాలుగా నరికినారు. కొన్ని చోట్ల పార్క్ సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన ఫెన్సింగ్ పూర్తిగా ద్వంసం అయి పశువులు, మేకలు, గొర్లు పచ్చని చెట్లను తినడం వల్ల 'పల్లె వనాలు' పూర్తిగా నాశనం అయ్యాయి. పథకం ప్రారంభంలో పల్లె ప్రకృతి వనాలు చూడ ముచ్చటగా ఉండగా..నేడు అధికారులు, ప్రభుత్వం(పాలకుల) నిర్లక్ష్యం మూలంగా పల్లె ప్రకృతి వనాలు పచ్చదనం లేక కళతప్పాయి. ఇప్పటికైనా అధికారులు.. పాలకులు స్పందించి పర్యావరణాన్ని పెంపొందించే లక్ష్యంలో మసకబారుతున్న పచ్చని పల్లెలను రూపుదిద్దాలని యావత్ ప్రజానికం ఆకాంక్షిస్తుంది

# జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ శబరీష్





ములుగు జిల్లా ప్రతినిధి, జూన్ 02 (భారత శక్తి): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ములుగు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డా. శబరిష్.పి జాతీయ జెండాను ఆవిష్కరించి, ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లా ప్రజలకు పోలీసు అధికారులకు , సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 2014, జూన్ 2న, అధికారికంగా ఏర్పడిందన తెలంగాణ రాష్ట్రం నేటితో పదకొండు సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం,అభివృద్ధి చెందడంలో రాష్టం కోసం జీవితాల్ని త్యాగం చేసిన అమరవీరుల పాత్ర ఎంతో ఉందని అన్నారు. సమాజం ప్రశాంత వాతావరణం ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని, రాష్ట్ర అభివృద్ధి లో పోలీసులు కృషి చేస్తున్నారని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో పోలీస్ శాఖ సిబ్బంది మనస్ఫూర్తిగా కర్తవ్య నిర్వహణ చేయాలని, సంఘ విద్రోహుల పట్ల కఠినంగా ఉంటూ, సాధారణ ప్రజలకు భరోసా కల్పిస్తూ ఎలాంటి వివక్ష లేకుండా ప్రజలందరికీ ఒకే రకమైన సేవలు అందించాలని, అధికారులు సిబ్బంది క్రమశిక్షణతో మరింత బాధ్యతగా పనిచేసి, రాష్ట్ర స్థాయిలో, జాతీయ స్థాయి లో ములుగు జిల్లాకు ఇంకా మంచి పేరు, కీర్తి ప్రతిష్ట లు తీసుకురావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి సదానందం, ఏటూరు నాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ, డి సి ఆర్ బి డి ఎస్ పి కిషోర్ కుమార్, ములుగు డిఎస్పి రవీందర్, ఇన్స్పెక్టర్ లు రమేష్, శంకర్, సురేష్, సంతోష్, తిరుపతి ఇతర అధికారులు మరియు సిబ్బంది హాజరయ్యారు.

# రాజన్న ఆలయాన్ని మూసివేయడం ఉండదు

## ఆలయ విస్తరణ పై త్వరలో పవర్ పాయింట్ ప్రదర్శన.

## రూ.76 కోట్ల పనులకు త్వరలో టెండర్లు.

## భీమేశ్వరాలయంలో దర్శనాలకు ఏర్పాటు.

## అత్యాధునిక వసతులతో 50 ఎకరాల్లో నూతన గోశాల.

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.

## గోశాలను సందర్శించిన దేవదాయ శాఖ కమిషనర్,కలెక్టర్



వేములవాడ, జూన్ 02 (భారత శక్తి) : వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ పనుల పై త్వరలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వేములవాడ పట్టణ వాసులు, భక్తులు, ప్రజలందరికీ అవగాహన కల్పించనున్నట్లు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ రాజన్న ఆలయ విస్తరణ, భీమేశ్వరాలయంలో ఏర్పాట్లపై ఆలయ గెస్ట్ హౌస్ లో సోమవారం సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, దేవాదాయ శాఖ కమిషనర్ వెంకట్రావు,వీటీడీఏ వైస్ చైర్మన్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అనంతరం ప్రభుత్వ విప్ ఆది మాట్లాడుతూ రాజన్న ఆలయ విస్తరణపై భక్తులు, వేములవాడ వాసులు, ప్రముఖులు, పండితులు అందరికీ త్వరలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించనున్నట్లు విప్ తెలిపారు. రూ. 76 కోట్లతో ఆలయ విస్తరణ పనులకు త్వరలో టెండర్లు పిలువనున్నట్లు వివరించారు. రాజన్న ఆలయాన్ని మూసివేయమని స్పష్టం చేశారు. దీనిపై ఎలాంటి అసత్య ప్రచారాలు చేయువద్దని సూచించారు.స్వామి వారికి నిత్య పూజలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఆలయంలో పనులు చేపట్టనున్న దృష్ట్యా భక్తులకు భీమేశ్వరాలయంలో దర్శనానికి ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. భీమేశ్వరాలయంలో నిత్య కల్యాణం షెడ్లు,భక్తుల దర్శనం క్యూలైన్లు, కోడెమొక్కుల క్యూ లైన్లు, ఆలయ ఆవరణలో షెడ్లు తదితరుల మౌలిక వసతులు వంటి మొత్తం 8 పలు అభివృద్ధి పనులకు త్వరలో టెండర్లు పిలువనున్నట్లు వెల్లడించారు. విశాలమైన స్థలం, ఆధునిక సౌకర్యాలతో గోశాలలు నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించగా, స్థానికంగా స్థలం గుర్తించాలని చర్చించారు.రాజన్న ఆలయ సమీపంలో కిలోమీటర్ పరిధిలో పెద్ద పెద్ద భవనాలు నిర్మించవద్దని గతంలో జారీ చేసిన జీవో ను 100 మీటర్లకు కుదించాలని చర్చించి సదరు జిఓ సవరణ ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి సమర్పించాలని పేర్కొన్నారు.

::కోడెల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి::

రాజన్న ఆలయానికి సంబంధించిన గోశాల లోని కోడెల సంరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని దేవాదాయ శాఖ కమిషనర్ అధికారులను ఆదేశించారు ఈ సందర్భంగా గోశాల ఆవరణ కోడెలను కలెక్టర్ తో కలిసి పరిశీలించి అధికారులకు పలు సూచనలు సలహాలు అందజేశారు. కోడెలకు పచ్చి గడ్డి ఇవ్వాలని నాణ్యమైన దాన పెట్టాలని క్రమం తప్పకుండా వైద్య శిబిరాలు నిర్వహించి కావాల్సిన మందులు అందజేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో నాయగన్, ఈఓ వినోద్, ఈఈ రాజేశ్, డీఈ రఘునందన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

## జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో సయ్యద్ అలీ. రాజన్న సిరిసిల్ల, జూన్ 02 (భారత శక్తి) : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జిల్లా పోలీస్ భవన్ సమీపంలోని పరేడ్ గ్రౌండ్ లో సోమవారం నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ముందుగా సిరిసిల్లలోని పాత బస్ స్టాండ్ సమీపంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే తదితరులతో కలిసి నివాళులర్పించారు. అనంతరం పరేడ్ గ్రౌండ్లో జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా తన సందేశాన్ని వినిపించారు.అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. జిల్లాలోని 110 స్వశక్తి సంఘాలకు 102 కోట్ల 45 లక్షల బ్యాంక్ లింకేజీ రుణాలను పంపిణీ చేశారు. ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి ఆద్వర్యంలో ప్రతి గ్రామానికి నాణ్యమైన విధానం %-% రైతన్నకు నేస్తం( యథా బీజం %-% తథా సస్యం) పేరిట వానాకాలం 2025లో నాణ్యమైన వితనాలను పలువురు రైతులకు అందజేశారు. టీ ప్రైడ్ పథకం కింద 42 మంది ఎస్సీ, ఎస్టీ లబ్దిదారులకు 1 కోటి 85 లక్షల సబ్సిడీ మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. అనంతరం రవాణా శాఖ, ఆర్టీసీ ఆద్వర్యంలో శకటాలను ప్రదర్శించారు.ఈ సందర్భంగా ఆయా శాఖల ఆద్వర్యంలో అందించే సేవలు, పథకాలపై వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపరెడ్డి వేములవాడ సిరిసిల్ల ఆర్డీవోలు రాధాబాయి వెంకటేశ్వర్లు, అడిషనల్ ఎస్పీ చంద్రయ్య డిఎస్పి చంద్రశేఖర్ రెడ్డి,సిరిసిల్ల తహసిల్దార్ మహేష్ కుమార్ మున్సిపల్ కమిషనర్లు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక క్రమశిక్షణ లోపించింది

# తెలంగాణ దివాలా తీసింది బీజేపీ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి

హైదరాబాద్, జూన్ 2తెలంగాణ రాష్ట్రం ఆర్థిక క్రమశిక్షణ లోపించి దివాలా తీసిందని ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి అన్నారు. వందలాది మంది బలిదానాలతో సాధించుకున్న తెలంగాణ, గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిపోయిందని ఆయన విమర్శించారు. సోమవారం తెలంగాణ బీజేపీ కార్యాలయంలో జరిగిన తెలంగాణ అవతరణ దినోత్సవంలో ఆయన ప్రసంగించారు."చిన్న రాష్ట్రమైన తెలంగాణకు ఆర్థిక వనరులు పుష్కలంగా ఉన్నాయి, కానీ ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల అన్ ప్రొడక్టివ్ స్కీమ్లకు నిధులు మళ్లించి రాష్ట్రాన్ని ఆర్థికంగా దెబ్బతీశారు" అని ఏవీఎన్ రెడ్డి ఆరోపించారు.

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు:ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్





(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జూన్ 02: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు. శ్రీమతి సోనియా గాంధీకి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్ర సాధన పోరాటంలో ప్రాణాలు అర్పించిన అమరుల త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఆదిలాబాద్ కలెక్టరేట్ ప్రాంగణంలో ముఖ్య అతిథిగా పాల్గొని షబ్బీర్ అలీ జాతీయ పతాకావిష్కరణ చేశారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ,60 ఏళ్లుగా సాగిన తెలంగాణ ఉద్యమంలో పాలుపంచుకున్న కవులు, కళాకారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, మేధావులు, జర్నలిస్టులు, న్యాయవాదులు, కార్మికులు, కర్షకులు, మహిళలు, రాజకీయ పార్టీల నాయకులకు అభినందనలు తెలిపారు.ప్రజలు కలిసి కట్టుగా పోరాడి సాధించుకున్న తెలంగాణ ఏర్పడి 12వ ఏటలోకి అడుగుపెడుతోంది అన్నారు.తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ రైజింగ్ నినాదంతో రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి .అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచేలా సరికొత్త విధానాలతో భవిష్యత్తు ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నాం అన్నారు.తెలంగాణకు మహిళలే పునాది. అందుకే కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళుతోంది. మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇందిరా మహిళా శక్తి మిషన్ పాలసీని ఆవిష్కరించుకున్నాం. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో తొలి ఏడాదిలోనే రూ.21వేల కోట్లు సున్నా వడ్డీ రుణాలను పంపిణీ చేశాం. పాఠశాలల్లో మౌళిక సదుపాయాలను కల్పించే పనులను అమ్మ ఆదర్శ కమిటీలకు అప్పగించాం. మహిళా స్వయం సహాయక సంఘాలతో సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయించాం. పెట్రోల్ బంకులు, పాఠశాలల నిర్వహణ, యూనిఫాంలకుట్టుపనితో పాటు మహిళా శక్తి క్యాంటీన్లను నిర్వహించేలా మహిళలను ప్రోత్సహిస్తున్నాం. తాము తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించేందుకు అంతర్జాతీయ మార్కెట్ లో మహిళా సంఘాలు పోటీ పడేలా హైటెక్ సిటీ పక్కన శిల్పారామంలో100 ఇందిరా మహిళా శక్తి స్టాళ్లను ఏర్పాటు చేశాం.మహిళా సంఘాల ద్వారా 600 బస్సులు కొనుగోలు చేయించి.. ఆర్టీసీకి అద్దెకు ఇచ్చే ఆలోచన చేశాం. ఇప్పటికే 150 బస్సులను వారికి అందజేసి రాష్ట్ర ఆర్థిక నిర్మాణంలో మహిళలను భాగస్వాములను చేస్తున్నాం. మహాలక్ష్మి పథకం ద్వారా రూ.500లకే వంట గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు అందిస్తున్నాం.రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోంది. ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తులను చేశాం. కేవలం ఎనిమిది నెలల్లో 25లక్షల, 35వేల,964 మంది రైతులకు రూ.20,617 కోట్లు రుణమాఫీ చేసి అన్నదాతల రుణం తీర్చుకున్నాం. రూ.15,333 కోట్లతో రైతులకు 24గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. రైతు భరోసా పథకం కింద రైతులకు పెట్టుబడి సాయాన్ని ఎకరాకు రూ.12వేలకు పెంచాం. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంతో భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబానికి ఏడాదికి రూ.12వేలు అందిస్తున్నాం.వరి ధాన్యానికి మద్ధతు ధరతో పాటు సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నాం. దీనివల్ల రైతులకు అదనపు ఆదాయం లభించడమే కాకుండా రాష్ట్రంలో సన్న ధాన్యం దిగుబడి భారీగా పెరిగింది. దీంతో 275 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తితో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ గా నిలిచింది. పెరిగిన ధాన్యం ఉత్పత్తికి తగినట్టుగా రాష్ట్రవ్యాప్తంగా 8వేలకు పైగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశాం. రైతులు పండించిన ప్రతీ గింజను ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులు దళారుల బారిన పడకుండా చూస్తున్నాం. భూ వివాదాలు లేని తెలంగాణ లక్ష్యంగా భూ భారతి-2025 చట్టాన్ని తీసుకువచ్చాం. భూ హక్కుల రికార్డులు పక్కాగా నిర్వహించి, భూ యజమానులకు భరోసా కల్పిస్తున్నాం. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నాం.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 16నెలల్లోనే 60వేలకు పైగా ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసి, నియామక పత్రాలను అందించాం. డీఎస్సీ ప్రకటించి 10వేల మందికి పైగా ఉపాధ్యాయులను నియమించాం. వైద్యరంగంలో, పోలీస్, నీటిపారుదల, సింగరేణి కాలరీస్, ఇలా వివిధ రంగాలలో ఖాళీలను భర్తీ చేస్తూ నిరుద్యోగులకు భరోసా కల్పిస్తున్నాం. ఉద్యోగ నియామకాలకు సంబంధించి జాబ్ క్యాలెండర్ను ప్రకటించి అమలు చేస్తున్నాం.విద్య, వైద్య రంగాల్లో ప్రక్షాళనకు విప్లవాత్మక చర్యలు తీసుకున్నాం. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే ఉందని మేం విశ్వసించాం. ప్రైవేటు విద్యాసంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలల్లో విద్య ప్రమాణాలు పెంచేందుకు విద్యా కమిషన్ ను నియమించాం. మెరుగైన విద్య వ్యవస్థ ఏర్పాటుకు సమగ్ర విధానాన్ని రూపొందించాలని కమిషన్ ను ఆదేశించాం. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ప్రీ స్కూల్ విధానం తీసుకువచ్చే ఆలోచన చేస్తున్నాం. ప్రభుత్వ గురుకులాలు, హాస్టల్స్ లో మెస్ చార్జీల సమస్యను పరిష్కరించాం. గతంలో ఎప్పుడూ లేని విధంగా డైట్ చార్జీలను 40శాతం, కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులంతా ఒకే ప్రాంగణంలో చదువుకునేలా యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం. తొలి దశలో రూ.11,600 కోట్లతో 58 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం చేపట్టాం. అన్నారు భవిష్యత్తు కూడా కాంగ్రెస్ పార్టీది కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ ప్రజల పార్టీ మాట ఇస్తే తప్పని పార్టీ అన్నారుఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా , ఎస్పీ అఖిల్ మహాజన్, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లాలో మోటర్ సైకిల్ దొంగల ముఠా అరెస్ట్..



భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, జూన్ 02:పిర్యాదు దారుని యొక్క దరఖాస్తు మేరకు విచారణ చేపట్టగా, మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లాలోని హిమాయత్ నగర్ కి చెందిన

1. జాదవ్ గంగాధర్, వయసు: 26 సం.లు,
2. గణేష్ కాల్బొందే,వయస్సు:27 సం:లు,
3. దిగంబర్ బందర్వార, వయస్సు:27 సం:లు,

అను ముగ్గురు ముఠాగా ఏర్పడి వారుచేసే పనుల వలన వచ్చే డబ్బులు వారి జల్సాలకు సరిపోవడం లేదని, అందుకు వారు సులభంగా డబ్బులు సంపాదించాలంటే బైకులు దొంగతనాలు చేసి, గుర్తు తెలియని వ్యక్తులకు అమ్ముకొని వచ్చిన డబ్బులతో జల్సాలు చేయాలనీ నిర్ణయించుకొని, వారు గతములో బైకుల దొంగతనాలు చేసిన చోట మళ్ళీ మళ్ళీ దొంగతనాలు చేస్తే దొరికిపోతారనే ఉద్దేశ్యముతో, ఈ ముగ్గురిలో జాదవ్ గంగాధర్ అను వ్యక్తి గతం లో జీవనోపాధి కొరకు నిర్మల్ కి వచ్చి మేస్త్రి పని చేయడం ద్వారా ఈ ప్రాంతం తెలుసు కాబట్టి అతను తన ఇద్దరు ఫ్రెండ్స్ ని నిర్మల్ కి తీసుకొని వచ్చి ముగ్గురు కలిసి నిర్మల్ లోని వివిధ ప్రాంతాల్లో డమ్మీ తాళం చెవి ని ఉపయోగించి 8 మోటార్ సైకిళ్ళను దొంగతనం చేసినారు. 8 మోటార్ సైకిళ్ళను నేరస్తులు అమ్ముకొనుటకు బంగాల్ పేట్ శివారులో పెట్టి, అక్కడ ఉన్నారని నమ్మదగిన సమాచారం రాగ నిర్మల్ ఇన్స్పెక్టర్ యం.ప్రవీణ్ కుమార్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల కు తెలియజేయటంతో వెంటనే ఎస్పీ ఆదేశాలతో తన సిబ్బంది తో వెళ్ళి 8 బైకులతో సహ ముగ్గురు నేరస్తులను పట్టుకొని రిమాండ్ కి తరలించనైనది. నిందితులను పట్టుకోవడంలో మరియు విచారణలో చాకచక్యంగా వ్యవహరించిన నిర్మల్ పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్సై సందీప్. సిసిఎస్ ఇన్స్పెక్టర్ సమ్మయ్య, ఆర్.ఎస్ఐ సాయి కృష్ణ మరియు కానిస్టేబుల్ లను నిర్మల్ ఎస్పీ డా.జి.జానకి షర్మిల ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనల గురించి తెలిసిన వెంటనే పోలీసులకు 100 డేల్ ద్వారా లేదా 8712659599 కి సమాచారం అందించాలని తెలిపారు.

# తెలంగాణ ఏర్పాటులో బీజేపీది కీలక పాత్ర

## కాంగ్రెస్ మోసపూరిత హామీలతో ప్రజలను వంచిస్తోంది

## బీజేపీ నాయకుడు పొంగులేటి సుధాకర్ రెడ్డి

హైదరాబాద్, జూన్ 2

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో భారతీయ జనతా పార్టీది కీలక పాత్ర అని, మొట్టమొదట కాకినాడ తీర్మానంతో తెలంగాణకు బీజం వేసిందే బీజేపీ అని ఆ పార్టీ సీనియర్ నేత పొంగులేటి సుధాకర్ రెడ్డి అన్నారు. అమరవీరుల త్యాగాలతో ఏర్పడిన తెలంగాణలో, కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో, గాలి వాగ్దానాలతో ప్రజలను వంచిస్తోందని ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు. సోమవారం తెలంగాణ బీజేపీ కార్యాలయంలో జరిగిన తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకల్లో ఆయన ప్రసంగించారు."నా తెలంగాణ కోటి రతనాల వీణ" అని గుర్తు చేస్తూ, సుష్మా స్వరాజ్ వంటి నేతల త్యాగాలను ఆయన స్మరించుకున్నారు. ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీలు ఉద్యమ స్ఫూర్తితో సమరభేరి మోగించాయని, ఎంతో మంది జైలు పాలయ్యారని అన్నారు. వారి త్యాగాల సాక్షిగా, కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో ప్రజలను గాలికి వదిలేసిందని దుయ్యబట్టారు.

ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను చిత్తశుద్ధితో నెరవేర్చాలని, ముఖ్యంగా తెలంగాణ సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో, కిషన్ రెడ్డి, బండి సంజయ్ వంటి నేతల కృషితో కేంద్రం నుంచి తెలంగాణ అభివృద్ధికి అనేక నిధులు వస్తున్నాయని తెలిపారు. అభివృద్ధిలో రాజకీయాలు చేయకుండా, కేంద్రం చేస్తున్న కార్యక్రమాలకు సహకరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి:భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి కడారి రాములు.



వేములవాడ, జూన్ 02 (భారత శక్తి) : భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి సుతారి, సెంట్రింగ్ కార్మికులతో సమావేశాన్ని ఆదివారం భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు నిర్వహించారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి.రాములు మాట్లాడుతూ, భవన నిర్మాణ కార్మికుల సమస్యలు మారడం లేదని,థంబ్ సిస్టం రద్దు చేయాలని కోరారు.లేబర్ కార్డులు రెన్యువల్ కావడం లేదని,లాప్స్ ఐనవి-నూతన లేబర్ కార్డులు కూడా ఇవ్వడం లేదని,లాప్స్ ఐనవాటిని ఆన్లైన్లో రద్దు చేసి, నూతన లేబర్ కార్డులు అయ్యే విదంగా చూడాలని అన్నారు. రెన్యువల్ చేయాలని,55 సంవత్సరాల కార్మికులకు 5వేల పెన్షన్ ఇవ్వాలని,సహజ మరణం 5 లక్షలు,ఆక్సిడెంట్ 10 లక్షలు, మ్యారేజ్ 1 లక్ష,డెలివరీ 50 వేలు,ఇంటి పర్మిషన్ ల మీద 1శాతం సెస్ డబ్బులను,ప్రయివేటు పరం కాకుండా ప్రభుత్వ ఆధ్వర్యంలోనే ఉండేలా చూడాలని తెలిపారు. థంబ్ సిస్టంను రద్దు చేసే విదంగా కాంగ్రెస్ ప్రభుత్వం చూడాలని, కార్మిక శాఖ ఆధ్వర్యంలో ప్రతి జిల్లాలో కార్మికులు, కార్మిక నాయకులు లేబర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో బోర్డ్ కమిటీని ఏర్పాటు చేయాలని,పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేయాలని తెలిపారు.అన్ని రకాల బెనిఫిట్స్ అందించాలని ఈ సందర్బంగా డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గాజుల పోశెట్టి,ఎల్ల దేవరాజు,ధర్మ,మల్లేశం, బండారి దేవయ్య,కోరేపు శ్రీను, డప్పు శ్రీను, తదితర కార్మిక సంఘం నాయకులు తో పాటు తదితరులు ఉన్నారు.

# రాజన్న ఆలయ నూతన గోశాల నిర్మాణానికి స్థల సేకరణ చేపట్టాలి.

## ప్రభుత్వ విప్ ఆదికి సూచించిన సీఎం రేవంత్ రెడ్డి



వేములవాడ, జూన్ 02 (భారత శక్తి) : వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి ఎంతో ప్రీతికరమైన రాజన్న కోడెల సంరక్షణ కోసం అత్యాధునిక వసతులతో, సువిశాలమైన నూతన గోశాల నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణ చేపట్టాలనీ ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఖతర్ పర్యటనలో భాగంగా తెలంగాణ గల్ఫ్ సమితి ఖత్తర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొని రాష్ట్రనికి తిరిగి వచ్చిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు.ఇటీవల 200 కోట్లతో వేములవాడ నియోజకవర్గనికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ మంజూరి చేయడం పట్ల,ఏఐసీసీ ప్రకటించిన కమిటీల్లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ,డిలిమిటేషన్ కమిటీ సభ్యులుగా నియమించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు.ఖతర్ పర్యటన వివరాలను ముఖ్యమంత్రి వివరించారు.రాజన్న ఆలయంలో జరగబోవు అభివృద్ధి,గోశాలలో జరుగుతున్న పలు అంశాలపై ముఖ్యమంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు.గోశాలలోని కోడెలకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని, అత్యాధునిక వసతులతో సువిశాలమైన స్థలంలో నూతన గోశాల నిర్మాణం కోసం స్థల సేకరణ చేయాలని వారు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా,కోడెలు అనారోగ్య బారిన పడకుండా ప్రభుత్వం తరుపున,ఆలయం తరుపున తగు జాగ్రత్తలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు.

# అమరుల త్యాగాలతోనే తెలంగాణ ఏర్పాటు.

## -మలిదశ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి.

## -తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పంతంగి వీరస్వామి గౌడ్.



సూర్యాపేట జిల్లా బ్యూరో (భారతశక్తి) జూన్ 2: సీమాంధ్ర పెట్టుబడిదారుల కబంధ హస్తాల నుండి తెలంగాణ విముక్తి కోసం అమరుల రక్తతర్పణ, ప్రజల పోరాటాల ఫలితంగానే ఏర్పాటు జరిగిందని తెలంగాణ జై గౌడ్ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ సామాజిక ఉద్యమకారులు, రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆయన కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 1969 ఉద్యమం మొదలుకొని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగేంత వరకు ఎంతోమంది ఉ ద్యమకారులు అమరులయ్యారని గుర్తు చేశారు.

1969 లో సుమారు 400 మంది విద్యార్థులు అమరులు అయ్యారని గుర్తు చేశారు. 1996- 97 సంవత్సరంలో మలిదశ తెలంగాణ ఉద్యమం లో బడుగు, బలహీన వర్గాలను ఏకం చేసి పోరాటం చేసిన బెల్లి లలితక్క, మారోజు వీరన్న వంటి వారు ఎంతోమంది తమ అమూల్యమైనటువంటి ప్రాణాలను కోల్పోయారని వారి త్యాగం వృధా కాదన్నారు. 2001 నుండి కేసీఆర్ సారథ్యంలో టిఆర్ఎస్ పార్టీతో పాటు వివిధ ప్రజా సంఘాలు, కుల సంఘాలు,ఉద్యమ సంఘాలు, విద్యార్థులు జేఏసీగా పోరాటం చేసి తెలంగాణ సాధించారని కొనియాడారు. వలసవాదుల పాలన నుండి విముక్తి కాబడిన తెలంగాణను ప్రభుత్వాలు మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని పంతంగి వీరస్వామి గౌడ్ అభిప్రాయపడ్డారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిన తర్వాత 33 జిల్లాల ఏర్పాటుతో ప్రజలకు పాలన సౌకర్యం మెరుగుపడిందని చెప్పారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం జరిగిన తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వాలు వ్యవసాయ రంగానికి నీళ్లు, అభివృద్ధికి నిధులు,నిరుద్యోగులకు ఉ ద్యోగ అవకాశాలు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

తెలంగాణ ఉద్యమకారులు వారి జీవితాలు దుర్భరమైన పరిస్థితులు గడుపుతున్నారని వారు ఎంతో మనోవేదనకు గురవుతున్నారని అన్నారు. మలిదశ పోరాటంలో ఉద్యమించిన ఉద్యమకారులకు ప్రభుత్వం 250 గజాల ఇంటి స్థలం కేటాయించడంతోపాటు పింఛన్ సౌకర్యం కల్పించడంతోపాటు రాజకీయ రంగంలో అవకాశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ పట్టణ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్, రియల్ ఎస్టేట్ జిల్లా గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కోశాధికారి పాల సైదులు, జిల్లా కార్యదర్శి ఖమ్మం పాటి అంజయ్య గౌడ్, పట్టణ కార్యదర్శి ఐతగాని మల్లయ్య గౌడ్, సహాయ కార్యదర్శి ఆకుల మారయ్య గౌడ్, పట్టేటి కిరణ్, పట్టణ ఉపాధ్యక్షుడు బానోతు జానీ నాయక్, బొమ్మగాని వెంకన్న గౌడ్, ఆము, సారగండ్ల కోటేష్, తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ గోశాల నిర్వహణలో పూర్తి నిర్లక్ష్యం అధికారులదే:చల్మెడ లక్ష్మీనరసింహారావు



వేములవాడ,జూన్ 02 (భారత శక్తి) : వేములవాడ రాజన్న ఆలయ గోశాల నిర్వహణలో పూర్తిగా పర్యవేక్షణ, నిర్లక్ష్యం వహించడం ద్వారా కోడెలు పిట్టల్లా రాలిపోయాయని ఇందుకు కారణమైన అధికారులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. ఆయన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశంలో ఎక్కడా చీమ చిటిక్కుమన్న మాట్లాడే ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కోడెల మృత్యువాత పడుతున్న ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. గత ఆరు మాసాల క్రితం మంత్రి కొండా సురేఖ ఇచ్చిన సిఫారసు లేకతో ఒకరికి 60 కోడేలు కేటాయించడం ద్వారా ఈ పంపిణీ ఆగిపోయిన విషయం తెలిసిందే అని చెప్పారు. తెలంగాణలోనే ఇంట్లో శుభకార్యం జరిగిన ముందుగా రాజన్నకు మొక్కులు చెల్లించుకునే ఆనవాయితీలో భాగంగా ప్రతినిత్యం స్వామివారికి కోడెలు సమర్పిస్తున్నారని తెలిపారు. మరో వైపు గుడి మూసివేస్తారని ప్రచారంలో భాగంగా భక్తులు ప్రతినిత్యం వేలాదిగా తరలివస్తూ అత్యంత ప్రీతిపాత్రమైన స్వామివారికి కోడెను కూడా భక్తులుసమర్పించుకుంటున్నారని అన్నారు. ఆరు మాసాలుగా కోడెల పంపిణీ ప్రక్రియ నిలిచిపోగా, దీంతో తిప్పాపూర్ గోశాలలో కేవలం 500 కోడెలు మాత్రమే ఉంచే స్థలంలో 1200 కు పైగా కోడెలను ఉంచడం ద్వారా అనారోగ్యం బారిన పడి సరియైన ఆహారం అందక మృత్యువాత పడుతున్నాయన్నారు. సాక్షాత్తు పశు వైద్యాధికారులే నిర్ధారించడం దురదృష్టకరమన్నారు,స్వామివాకి అత్యంత ప్రతిపాత్రమైన కోడె ముక్కు ద్వారా 22 కోట్ల ఆదాయం వస్తుండగా కనీసం వాటికి ఆహారం పెట్టలేని దుస్థితిలో రాజన్న ఆలయ అధికారులు ఈ ప్రభుత్వం ఉండడం దురదృష్టకరమని హెద్దేవా చేశారు.500 చోట 1200 కు పైగా కోడేలు ఉండడం కనీస ఆహారం లేక మృతి చెందడంలో అధికారులకు నాయకులకు కనీస మానవత్వం కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు.అసలు రాజన్న కోడెలకు ఎంతమంది సిబ్బంది పని చేస్తున్నారు,ఏమైనా వైద్య సదుపాయాలు కల్పించి మందులు కొనుగోలు చేశారా మీ దగ్గర ఏమైనా ఆధారాలు ఉన్నాయా అని ప్రశ్నించారు. చనిపోయిన తర్వాత మాత్రమే అధికారులు హడావిడి చేస్తూ పంపిణీకి సిద్ధమవుతున్నట్లు కలెక్టర్ ప్రకటన చేస్తున్నారు. గతంలో జరిగిన అవకతవకలను దృష్టిలో పెట్టుకొని తప్పనిసరిగా పకడ్బందీగా పంపిణీ జరగాలని సూచించారు. ఇకపై రాజన్న కోడెలకు శాశ్వత పరిష్కారంగా 50 ఎకరాల స్థలాన్ని కొనుగోలు చేసి వాటిని కాపాడి భక్తుల మనోభావాలను గౌరవించాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే భక్తుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. రాజస్థాన్ ప్రాంతంలో 2వేల ఎకరాల్లో 1లక్ష 50 వేల కోడెలను సంరక్షిస్తున్నారని అక్కడిలాంటి ప్రదేశాలకు వెళ్లి అధ్యాయనం చేసి కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు నిమ్మ శెట్టి విజయ్ , జోగిని శంకర్, నరాల శేఖర్,నాయకులు కందుల క్రాంతి కుమార్, రామతీర్థపు రాజు, వంగల శ్రీకాంత్, అనిల్,ముద్రకుల వెంకటేష్, దేవరాజ్, సుంకపాక రాజు, అంజద్ పాషా, పర్వేజ్ లతో పాటు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు ఉన్నారు.

# అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి:ఇంచార్జి డిఆర్వో శ్రీనివాసులు



కడప, జూన్ 2(భారత శక్తి) : ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని ఇంచార్జి డిఆర్వో శ్రీనివాసులు జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం సభాభవన్ లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) లో ఇంచార్జి డిఆర్వో శ్రీనివాసులు, ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు పారదర్శకంగా పరిష్కార నివేదికను అందివ్వాలని ఆదేశించారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని..మైలవరం మండలం నవాబ్ పేటకు చెందిన వెన్నపూస శివశంకర్ రెడ్డి.. స్థానిక సిమెంట్ ఫ్యాక్టరీ వారు తన వ్యవసాయ పొలాల్లోకి వెల్లేందుకు దారిలేకుండా చేశారని తమకు న్యాయం చేయాలని అర్జీ పత్రాన్ని అందజేశారు. జమ్మలమడుగుకుకు చెందిన హరి ప్రసాద్ తన కుమారుడు తారక రామారావు పేరును లీలా కార్తికేయ గా మార్చుకోనుటకు వినతి పత్రాన్ని సమర్పించారు. రాజుపాలెం మండలం వెలవలి గ్రామానికి చెందిన జయంతి.. తనకు వికలాంగుల పింఛన్ మంజూరు చేయాలని వినతి పత్రాన్ని అందించారు.మైదుకూరు మండల కేంద్రంకు చెందిన నారాయణ తన కుమార్తెకు రాజుపాలెం మండలం వెల్లాల ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో సీటు ఇప్పించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఏ పిడి రాజ్యలక్ష్మి, డ్వామా పీడి ఆదిశేషారెడ్డి, ఐసిడిఎస్ పీడి శ్రీలక్ష్మి, సోషల్ వెల్ఫర్ డిడి సరస్వతి, ఎస్డీసీ వెంకటపతి, జిల్లా రిజిస్ట్రార్ బాబు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, జూన్ 02:సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతిబింబించేలా వివిధ శాఖల ఆధ్వర్యంలో శకటాలను ప్రదర్శించారు. వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, అటవీ, పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సమాఖ్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, మహిళా శిశు సంక్షేమం, నీటి పారుదల, ఫిషరీస్, వివిధ శాఖల ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు చేశారు.ముఖ్య అతిథితో కలిసి కలెక్టర్ ఇతర అధికారులు స్టాళ్లను సందర్శించారు.అమరవీరుల త్యాగాల పునాదులపై, పోరాడి సాధించుకున్న తెలంగాణ నేడు అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు . రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల స్ఫూర్తితో తెలంగాణ ప్రగతిలో అన్ని వర్గాల ప్రజలు మమేకం కావాలని పిలుపునిచ్చారు.ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి, ఎస్పీ పరితోష్ పంకజ్, నారాయణఖేడ్ శాసనసభ్యులు సంజీవరెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంజయ్య, అదన్నపు కలెక్టర్ మాధురి, చంద్రశేఖర్, వివిధ శాఖ అధికారులు, పుర ప్రముఖులు ప్రజలు పాల్గొన్నారు.ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి, ఎస్పీ పరితోష్ పంకజ్, నారాయణఖేడ్ శాసనసభ్యులు సంజీవరెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంజయ్య, అదన్నపు కలెక్టర్ మాధురి, చంద్రశేఖర్, వివిధ శాఖ అధికారులు, పుర ప్రముఖులు ప్రజలు పాల్గొన్నారు.



సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా విశదపరిచారు.ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల కుటుంబాలను ఘనంగా సన్మానించారు. ఇతర విద్యార్థుల ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. జిల్లాలో కొనసాగుతున్న

# కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు.



భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, జూన్ 02: నిర్మల్ జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సోమవారం ఉదయం రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొని మొదట పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేశారు. విద్యార్థులకు మిఠాయిలు పంచి, బహుమతులను అందజేశారు.రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, అధికారులు, కలెక్టర్ క్యాంపు కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నోటి ఆరోగ్యానికి కృత్రిమ నాలుక

%మన నోటి ఆరోగ్యంలో బ్యాక్టీరియా కీలక పాత్ర పోషిస్తుంది. దుర్వాసన, చిగుళ్లవాపు దగ్గరి నుంచి పిప్పి పళ్ల వరకూ రకరకాల ఇబ్బందులకు కారణమవుతుంది. వీటిని నిర్ధరించి, చికిత్స చేయటం తప్పనిసరి. కానీ ఇన్‌ఫెక్షన్‌కు దారితీసే బ్యాక్టీరియాను గుర్తించటం అంత తేలిక కాదు. ఇందుకు చాలా సమయం పడుతుంది. ఖర్చూ ఎక్కువే అవుతుంది.



ఇలాంటి ఇబ్బందులను తప్పించటానికి శాస్త్రవేత్తలు తాజాగా 'కృత్రిమ నాలుక'ను సృష్టించారు! ఇది దంత సమస్యలకు కారణమవుతున్న బ్యాక్టీరియాను గుర్తించటమే కాకుండా నిర్వీర్యం చేసేస్తుంది కూడా.

బ్యాక్టీరియా ఇన్‌ఫెక్షన్లు రోజురోజుకీ ఎక్కువవుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా సంభవిస్తున్న మరణాలకు రెండో అతి పెద్ద కారణం ఇవే. నిర్ధరణలో పొరపడటం, చికిత్స ఆలస్యం కావటమూ మరణాలు పెరిగేలా చేస్తున్నాయి. పిప్పి పళ్లు, చిగుళ్ల వాపు వంటి దంత సమస్యల విషయానికి వస్తే- ఇవి రోజువారీ జీవితం మీద విపరీత ప్రభావం చూపుతాయి. శరీరంలో ఇతర జబ్బులకు దారితీస్తుంటాయి. కొన్నిసార్లు దంత ఇన్‌ఫెక్షన్ల వంటివి మెదడుకూ చేరుకోవచ్చు. మెదడు పొరల వాపు, చీము పట్టటానికి కారణం కావొచ్చు. అందువల్ల దంత సమస్యలకు కారణమవుతున్న బ్యాక్టీరియా రకాలను గుర్తించటం ప్రాధాన్యం సంతరించుకుంటోంది. ఈ నేపథ్యంలోనే కృత్రిమ నాలుక ఆసక్తి రేపుతోంది. పేరుకు నాలుక అని పిలుచుకున్నప్పటికీ నిజానికిదో రసాయన గ్రాహకాల అమరిక.

ఎలా పనిచేస్తుంది?

కృత్రిమ నాలుకలో ప్రధానమైనవి నానో పార్టికల్స్. ఒకరకంగా వీటిని సహజ ఎంజైమ్‌లను పోలిన నానోఎంజైమ్‌లు అనుకోవచ్చు. ఐరన్ డయాక్సైడ్‌తో తయారు చేసిన వీటికి డీఎన్‌ఏ పోచల పూత పూస్తారు. హైడ్రోజన్ పెరాక్సైడ్, రంగులేని ఇండికేటర్‌తో కూడిన ప్రత్యేక ద్రావణం మరో ముఖ్యమైన అంశం. నానో ఎంజైమ్‌ల సమక్షంలో ఈ ద్రావణం నీలం రంగులోకి మారుతుంది. అయితే డీఎన్‌ఏకు బ్యాక్టీరియా అంటుకొని ఉంటే అది నానోఎంజైమ్‌ల పత్రిచర్యను తగ్గిస్తుంది. దీంతో ద్రావణం అంత నీలంగా మారదు. నానోఎంజైమ్‌లకు వేర్వేరు డీఎన్‌ఏ రకాల పూత పూయటం వల్ల ఆయా బ్యాక్టీరియా రకాలను బట్టి వివిధ రంగులు ఏర్పడతాయి కూడా. ఇలా అతి త్వరగా బ్యాక్టీరియాను పట్టుకోవటమే కాకుండా ఒకే సమయంలో వివిధ రకాలనూ గుర్తిస్తుంది.

సంప్రదాయానికి భిన్నం

ప్రస్తుతం బ్యాక్టీరియాను గుర్తించటానికి వాటి నమూనాలను తీసుకొని, ల్యాబులో వృద్ధి చేసే పద్ధతిని ఉపయోగిస్తున్నారు. దీని ఫలితాలు రావటానికి రెండు, మూడు రోజులు పడుతుంది. కొత్త కృత్రిమ నాలుక అయితే చిటికెలోనే గుర్తిస్తుంది. అదీ చవకగా.

పరీక్షల్లో మేటి

కృత్రిమ నాలుకను పరిశోధకులు నోట్లో కనిపించే 11 రకాల బ్యాక్టీరియా నమూనాల మీద పరీక్షించగా మంచి ఫలితం కనిపించింది. ఇది లాలాజలం నమూనాల్లోని బ్యాక్టీరియానూ గుర్తించింది. దంతాల మీద పట్టే గార నమూనాను పరీక్షించి అది దంత సమస్యలు గలవారిదా? ఆరోగ్యవంతులదా? అనే విషయాన్నీ నిర్ణయించింది.

నిర్వీర్యమూ చేస్తుంది

తరచూ కనిపించే మూడు రకాల బ్యాక్టీరియాతో కూడిన ద్రావణంలో నానోఎంజైమ్‌లను వేయగా.. ఇవి బ్యాక్టీరియాను నిర్వీర్యం చేయటం విశేషం. మైక్రోస్కోప్‌తో పరిశీలించినప్పుడు బ్యాక్టీరియా పైపొర ఛిద్రమైనట్టూ తేలింది. అంటే మున్ముందు బ్యాక్టీరియా మూలంగా తలెత్తే దంత సమస్యల చికిత్సకూ దీన్ని వాడుకోవచ్చన్నమాట. కృత్రిమ నాలుకను నోట్లో ఎలా అమరుస్తారనేది ఇంకా స్పష్టం కాలేదు గానీ హానికర బ్యాక్టీరియాను గుర్తించటం, వాటిని నిర్వీర్యం చేయటం ద్వారా ఇది నోటి ఆరోగ్యంలో గణనీయమైన మార్పులు తేగలదని భావిస్తున్నారు.

# మారు దంతం మహా దృఢం

ఎవరి ముఖాన్ని చూసినా ముందు ఆకట్టుకునేది మెరిసే దంతాలే. ఇవి లేకపోతే నోరు బోసిపోతుంది. ముఖం కళ తప్పుతుంది. మనం ఆకర్షణీయంగా కనిపించటానికే కాదు.. ఆహారాన్ని నమలటానికి, తిన్నది జీర్ణం కావటానికి, స్పష్టంగా మాట్లాడటానికి కూడా దంతాలు అత్యవసరం. ఇంతటి కీలకమైన పళ్లకు పుచ్చిపోవటం, చిగుళ్ల వాపు, ప్రమాదాలు శాపంగా మారుతున్నాయి. వీటి మూలంగా ఎంతోమంది శాశ్వతంగా దంతాలను కోల్పోతున్నారు. వీటిని బ్రిడ్జి పద్ధతితోనో, కట్టుడుపళ్లతోనో పూరించొచ్చు గానీ అంత బలంగా ఉండవు. వీటితో కొన్ని చిక్కులూ ఎదురవుతుంటాయి. కాబట్టే డెంటల్ ఇంప్లాంట్స్‌కు రోజురోజుకీ ప్రాధాన్యం పెరుగుతోంది. వీటి మీద స్థిరపడే కృత్రిమ దంతాలు సహజ దంతాల మాదిరిగా కనిపించటమే కాకుండా అంతే బలంగా పనిచెయ్యటం విశేషం.



పళ్లు ఊడిపోవటం పెద్ద సమస్య. మనదేశంలో 65-74 ఏళ్ల వృద్ధుల్లో సుమారు 19% మంది పళ్లూడినవారేనని అంచనా. దీనికి తోడు ప్రమాదాల్లో గాయపడటం వల్ల చిన్న వయసులోనూ దంతాలను కోల్పోతున్నవారు ఎందరో. ఇంత పెద్ద సమస్య అయినా మనదగ్గర చాలామంది దీన్ని నిర్లక్ష్యం చేస్తుండటం ఆందోళనకరం. ఒకట్రెండు పళ్లూడితే ఏమవుతుందిలే? అని భావిస్తుంటారు. నిజానికి దీంతో చాలా అనర్థాలే ఉన్నాయి. ఒకటి- పోషణ కొరవడటం. పళ్లు ఊడిపోతే ఆహారం నమలటం కష్టమవుతుంది. ఇష్టమైన పదార్థాలు తినలేక ఇబ్బంది పడతారు. దీంతో పోషకాలు లభించక మొత్తంగా శరీరమే చతికిల పడుతుంది. రెండోది- దవడ ఎముక క్షీణించటం. పన్ను ఊడిన చోట ఏర్పడిన రంధ్రం పూడే క్రమంలో దవడ ఎముక కుంచించుకుపోతుంది. సాధారణంగా నములుతున్నప్పుడు దవడ ఎముక మీద బలం పడుతుంది. దీంతో అది బలంగా తయార వుతుంది. పన్ను ఊడినప్పుడు ఎముక మీద ఎలాంటి బలం పడకపోవటం వల్ల అది జీవితాంతం క్షీణిస్తూనే ఉంటుంది. ఫలితంగా ముఖాకృతి దెబ్బతింటుంది. దవడలు లోపలికి వీక్కుపోయినట్టు కనిపిస్తారు. మరో సమస్య- పక్క పళ్లకు ఇబ్బంది కలగలటం. ఒక పన్ను ఊడిపోతే దాని పక్కన ఉండేవి అటువైపునకు వాలటం మొదలవుతుంది. అవి ఖాళీ భాగంలోకి చొచ్చుకురావటం వల్ల కదలటం మొదలెడతాయి. కొన్నాళ్లకు వాటినీ తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇంప్లాంట్స్‌తో ఇలాంటి ఇబ్బందులను తప్పించుకోవచ్చు. పళ్లు ఊడినప్పుడు మొదటి 3, 4 నెలల్లోనే ఇంప్లాంట్స్ అమర్చితే దవడ ఎముక కుంచించకుండా చూసుకోవచ్చు. ఫలితంగా ముఖం ఆకృతి మునుపటిలాగానే ఉంటుంది. సహజ దంతాలతో నమిలినట్టుగా ఆహారాన్ని ఆస్వాదించొచ్చు.

ఇంప్లాంట్ అంటే?

ఒక్క మాటలో చెప్పాలంటే ఇదో కృత్రిమ దంత మూలం. టైటానియం లోహంతో తయారైన దీన్ని శస్త్రచికిత్స ద్వారా అమరుస్తారు. ఇందులో మూడు భాగాలుంటాయి. స్క్రూ మాదిరిగా ఉండే కింది భాగం దవడ ఎముకలో కుదురుకుంటుంది. దీని మీద దన్నుగా ఉండే భాగాన్ని, ఆ పైన కృత్రిమ దంతాన్ని బిగిస్తారు. శస్త్రచికిత్సలో ముందుగా దెబ్బతిన్న దంతాన్ని తొలగిస్తారు. దవడ ఎముకను శస్త్రచికిత్సకు అనుగుణంగా సిద్ధం చేసి, ఇంప్లాంట్‌ను అమరుస్తారు. దీని చుట్టూ ఎముక వృద్ధి చెంది, బలంగా కుదురుకున్నాక కృత్రిమ దంతాన్ని పట్టుకొని ఉండే భాగాన్ని బిగిస్తారు. అనంతరం దీని మీద కృత్రిమ దంతాన్ని (క్రౌన్) అమరుస్తారు. ఇంప్లాంట్ తయారీకి వాడిన టైటానియం లోహం ఎముకకు ఎలాంటి హాని కలిగించదు. దీని ఎలక్ట్రాన్ అయాన్ ఎముకతో సరిపోలుతుంది. కాబట్టి ఎముక కణాలు ఇంప్లాంట్‌కు అతుక్కుంటాయి. అక్కడ ఎముక వృద్ధి చెంది, బిగుతుగా స్థిరపడుతుంది. సహజ దంత మూలంలా మారుతుంది. అందుకే ఏ కారణంతో పళు ఊడినా ఇప్పుడు ఇంప్లాంట్‌కే ప్రాధాన్యం ఇస్తున్నారు. ఒకట్రెండు పళ్లు ఊడినా, మొత్తం పళ్లు ఊడినా ఇంప్లాంట్స్‌తో సరిచేయొచ్చు.

ఎవరికి చేస్తారు?

ఇంప్లాంట్ అమర్చటానికి చిగుళ్లు ఆరోగ్యంగా, దవడ ఎముక తగినంత ఉండటం ముఖ్యం. కొందరికి ఎముక పలుచగా ఉండొచ్చు. ఇలాంటివారికి శరీరంలోని ఇతర భాగం నుంచి ఎముకను తెచ్చి అతికిస్తారు (గ్రాఫ్టింగ్). పై దవడ ఎముక తగినంత ఎత్తు లేనివారికి, ముక్కు పక్క గాలిగదులు దవడకు మరీ దగ్గరగా ఉన్నవారికి సైనస్ లిఫ్ట్ సర్జరీ అవసరమవుతుంది. ఇందులో పై దవడకు అదనంగా ఎముకను జోడిస్తారు. ఆ తర్వాత ఇంప్లాంట్ అమరుస్తారు.


పిల్లల్లో పళ్లు విరిగిపోతే శరీర ఎదుగుదల పూర్తయ్యాకే ఇంప్లాంట్స్ పెట్టాల్సి ఉంటుంది. సాధారణంగా అబ్బాయిలైతే 18-19 సంవత్సరాలు.. అమ్మాయిలైతే 15-16 ఏళ్ల వరకు వేచి చూస్తారు. వీరికి అప్పటివరకు పళ్లకు అతుక్కునే బ్రిడ్జి లేదా తాత్కాలిక పళ్లు ఉపయోగపడతాయి.

సంప్రదాయ పద్ధతుల కన్నా మేలు

పళ్లన్నీ ఊడినవారు కట్టుడుపళ్లు వాడుకోవటం చూస్తూనే ఉంటాం. వీటితో చిక్కేంటంటే- లోతుగా ఉండటం, అందరికీ నరివడకపోవటం. సాధారణంగా కట్టుడుపళ్లు చిగుళ్ల కణజాలం, దవడ ఎముక మీద కూర్చుంటాయి. దవడ ఎముక బాగా అరిగిపోతే కట్టుడుపళ్లకు తగినంత దన్ను దొరకదు. నాణ్యమైన పదార్థంతో తయారుచేసినా, బిగుతుగా ఉండేలా రూపొందించినా కూడా నిరంతరం కదులుతూ ఉండొచ్చు. తరచూ బయటికి ఊడిరావొచ్చు. దీంతో కొందరు విసిగిపోయి వాటిని పూర్తిగా పక్కకు పెట్టేస్తుంటారు. వీలైనంత వరకు చిగుళ్లతోనే నములుతూ, రోజులు వెళ్లదీస్తుంటారు. వీరికి ఇంప్లాంట్ మంచి అవకాశం. ఒకట్రెండు పళ్లు ఊడినవారికి బ్రిడ్జి సాయంతో కృత్రిమ పళ్లను అమర్చే విధానమూ ఉంది. ఇందులో ఊడిన, విరిగిన వాటికి రెండు పక్కలా ఉండే పళ్లను కాస్త చెక్కి, బ్రిడ్జిని అమర్చుతారు. ఇంప్లాంట్స్ అమర్చితే ఆరోగ్యంగా, బలంగా ఉన్న పక్క పళ్లను చెక్కాల్సిన అవసరముండదు.


# పీసీఓఎస్‌తో చిగుళ్లవాపు

ఎక్కడి అండాశయాల్లో నీటి తిత్తులు (పీసీఓఎస్)? ఎక్కడి నోటి శుభ్రత? కానీ ఈ రెండింటికీ సంబంధం ఉందంటే నమ్ముతారా? ఇవి ఒకదాని మీద మరోటి ప్రభావం చూపుతున్నట్టు పరిశోధనలు పేర్కొంటున్నాయి మరి. సంతానాన్ని కనే వయసు మహిళల్లో 54% మందిలో పీసీఓఎస్ కనిపిస్తుంటుంది. నెలసరి అస్తవ్యస్తం కావటం, గడ్డాలు, మీసాలు మొలవటం, బరువు పెరగటం దీని ప్రధాన లక్షణాలు. అయితే పీసీఓఎస్‌తో బాధపడేవారికి చిగుళ్ల ఉబ్బు (పెరియోడాంటైటిస్) వచ్చే అవకాశం 28% ఎక్కువగా ఉంటున్నట్టు.. అలాగే చిగుళ్ల ఉబ్బు గలవారికి పీసీఓఎస్ తలెత్తే ముప్పు 46% అధికంగా ఉంటున్నట్టు తాజా పరిశోధనలు చెబుతున్నాయి. కొత్తగా పీసీఓఎస్ బారినపడ్డవారికి చిగుళ్లవాపు ఇంకాస్త ఎక్కువగా ఉంటోంది కూడా. ఈ రెండింటిలోనూ వాపు ప్రక్రియ (ఇన్‌ఫ్లమేషన్) కీలకపాత్ర పోషిస్తుండటం గమనార్హం. అండాశయ తిత్తుల సమస్య చిగుళ్లతో పాటు శరీరమంతటా స్వల్ప స్థాయిలో వాపు ప్రక్రియను ప్రేరేపితం చేస్తుంది. ఇది గార ఏర్పడటానికి, బ్యాక్టీరియా వృద్ధి చెందటానికి అనువైన వాతావరణం కల్పిస్తుంది. పీసీఓస్‌తో లాలాజల గ్రంథుల పనితీరూ అస్తవ్యస్తమవుతుంది. దీంతో నోరు ఎండిపోతుంది. పళ్ల మధ్య చిక్కుకున్న ఆహార పదార్థాలు బయటకు రావటంలో, బ్యాక్టీరియా వృద్ధిని నివారించటంలో లాలాజలం ముఖ్య పాత్ర పోషిస్తుంది. దీని ఉత్పత్తి తగ్గితే పళ్లు పుచ్చిపోవటం వంటి సమస్యలు బయలుదేరతాయి. ఇక చిగుళ్ల జబ్బుతో ఇన్సులిన్ నిరోధకత ఎక్కువవుతుంది. అంటే కణాలు ఇన్సులిన్‌కు సరిగా స్పందించవన్నమాట. ఇది పీసీఓఎస్ ఇబ్బందులను మరింత తీవ్రం చేస్తుంది. నోట్లో దీర్ఘకాలం వాపు ప్రక్రియ కొనసాగితే అది శరీమంతటికీ విస్తరించొచ్చు. ఫలితంగా పీసీఓఎస్ నియంత్రణ కొరవడుతుంది. మందులూ సరిగా పనిచేయవు. కాబట్టి అండాశయ తిత్తులు గలవారు నోటి శుభ్రత మీదా దృష్టి సారించటం మంచిదన్నది నిపుణుల సూచన.



# టైఫాయిడ్ తర్వాత జుట్టూడుతోందేం?


ఒక్క టైఫాయిడ్ అనే కాదు.. శరీరాన్ని ఒత్తిడికి గురిచేసే ఎలాంటి ఇన్‌ఫెక్షన్లయినా జుట్టు ఊడేలా చేయొచ్చు. సాధారణంగా మనకు రోజుకు 80 కన్నా తక్కువ వెంట్రుకలు రాలుతుంటాయి.



టైఫాయిడ్, కొవిడ్ వంటివి వచ్చినప్పుడు సహజంగా రాలాల్సిన ఈ వెంట్రుకలు విశ్రాంతి దశలోకి (కెటాజెన్ ఫేజ్) వెళ్తాయి. జ్వరం తగ్గిన మూడు నెలల తర్వాత ఇవి ఒక్కసారిగా రాలటం మొదలెడతాయి. దీన్నే అక్యూట్ టీలోజెన్ ఎఫ్లూవియం అంటారు. ఇందులో దువ్వినప్పుడు కుచ్చులు కుచ్చులుగా వెంట్రుకలు ఊడుతుంటాయి. కొందరికి చేత్తో ముట్టుకున్నా రాలుతుంటాయి. ఇలాంటి స్థితి మూడు, నాలుగు నెలల వరకు ఉంటుంది. నూటికి 90 మందికి ఊడిన జుట్టు తిరిగి వస్తుంది. భయపడాల్సిన పనేమీ లేదు. కాకపోతే మంచి పోషకాహారం తీసుకోవాలి. రోజూ గుడ్లు, మొలకెత్తిన గింజలు, పండ్లు, కూరగాయలు తినాలి. 'అయ్యో జుట్టు ఊడిపోతోందే' అని ఆందోళన చెందితే మానసిక ఒత్తిడి పెరిగి, మరింతగా ఊడిపోయే ప్రమాదముంది. కాబట్టి ప్రశాంతగా, ధైర్యంగా ఉండాలి. అవసరమైతే జుట్టు పెరగటానికి తోడ్పడే ప్రొటీన్లు, బయోటిన్ వంటి విటమిన్ల మాత్రలు వేసుకోవచ్చు. కఠినమైన బోరు బావి నీటికి బదులు మృదువైన మంచి నీటితో తల స్నానం చేయాలి. కెఫీన్, అమైనో ఆమ్లాలతో కూడిన షాంపూతో తలంటుకోవాలి. రోజూ రాత్రిపూట వెంట్రుకల కుదుళ్లకు కెపిక్సిల్ లేదా రెడెన్సీల్ వంటి ప్రొటీన్ సీరమ్‌లు రాసుకోవాలి. ఇవి నిద్రాణంగా ఉన్న వెంట్రుకల కుదుళ్లను ఉత్తేజితం చేస్తాయి. కొత్త వెంట్రుకలు మొలవటానికి తోడ్పడతాయి. ఇవి ఫలితం చూపించటానికి 3-4 నెలలు పడుతుంది. ఇలాంటి జాగ్రత్తలు తీసుకున్నా జుట్టు తిరిగి మొలవకపోతే పీఆర్‌పీ చికిత్స, మీసోథెరపీ ఉపయోగపడతాయి.

# గుండె లోపం పట్టుకోండి

మన శరీరంలోని ఏ అవయవం పనిచేయాలన్నా తగినంత ఆక్సిజన్, పోషకాలు అందాలి. వీటిని రక్తం ద్వారా సరఫరా అయ్యేలా చేసేది పిడికెడు గుండె. అలాంటి గుండె నిర్మాణమే అస్తవ్యస్తమైతే? పిండం దశ నుంచే గుండె లోపాలు మొదలవుతాయి. ఇవి ఆక్సిజన్‌తో కూడిన 'మంచి' రక్తం, కార్బన్ డయాక్సైడ్‌తో కూడిన 'చెడు' రక్తం కలిసిపోయేలా చేసి రకరకాల సమస్యలను తెచ్చిపెడతాయి.



అదృష్టమేంటంటే- గుండె లోపాలన్నింటికీ చికిత్సలు అందుబాటులో ఉండటం. ముందుగానే గుర్తించే వీలుండటం. నివారించుకోవటమూ సాధ్యమే.

మనదేశంలో రోజూ ప్రతి వెయ్యి కాన్పుల్లో 10 మంది శిశువులు.. అంటే ఒక శాతం మంది గుండె లోపాలతో పుడుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఏటా 20వేల మంది పిల్లల్లో ఇవి బయట పడుతున్నాయి. అయితే 20% మంది శిశువులకే సరైన సమయంలో చికిత్స అందుతోంది. దీనికి ప్రధాన కారణం గుండె లోపాల మీద సరైన అవగాహన లేకపోవటం. మనదగ్గర పిల్లల్లో ఏ గుండెజబ్బునైనా రంధ్రాలేనని అనుకోవటం, అవి వాటంతటవే పూడుకు పోతాయని భావించటం చాలామంది చేసే పొరపాటు. దీంతో జబ్బు బాగా ముదిరిపోయాక గానీ గుండె నిపుణులను సంప్రదించటం లేదు. మరోవైపు సంక్లిష్టమైన గుండె లోపాలకు చాలా చోట్ల తగు చికిత్స సదుపాయాలు లేకపోవటం.. పేదరికం వంటి కారణాలతోనూ ఎంతోమంది పిల్లలు శస్త్రచికిత్సలకు నోచుకోవటం లేదు. గుండె లోపాలను ముందుగానే గుర్తించి, వీలైనంత త్వరగా చికిత్స చేయిస్తే మంచి ఫలితం కనిపిస్తుంది. కాబట్టి పుట్టు గుండె లోపాల (కంజెనిటల్ హార్ట్ డిఫెక్ట్స్) అవగాహన వారం సందర్భంగా వీటి గురించి తెలుసుకొని, అప్రమత్తంగా ఉండటం అవసరం. గుండె లోపాలు అనగానే ముందుగా గుర్తొచ్చేది గుండెలో రంధ్రాలు. నిజానికి ఇవొక్కటే కాదు.. చాలారకాల గుండె లోపాలు ఉన్నాయి. వీటిల్లో ప్రధానమైనవి, తరచూ చూసే సమస్యల గురించి తెలుసుకుందాం.

గుండెలో రంధ్రాలు (సెప్టల్ డిఫెక్ట్స్)

ప్రధాన గుండె లోపాలు ఇవే. మన గుండెలో నాలుగు గదులుంటాయి. పై రెండు గదులైన కర్ణికల మధ్యలో.. అలాగే కింది రెండు గదులైన జఠరికల మధ్యలో గోడలాంటి పొర (సెప్టమ్) ఉంటుంది. కర్ణికల మధ్య పొరను ఏట్రియల్ సెప్టమ్, జఠరికల మధ్య పొరను వెంట్రిక్యులార్ సెప్టమ్ అంటారు. ఇది మంచి, చెడు రక్తం కలిసిపోకుండా అడ్డుకుంటుంది. నిజానికి గుండె గదుల మధ్య రంధ్రం సహజమనే చెప్పుకోవాలి. పిండంలో చెడు రక్తాన్ని తల్లి శరీరమే శుద్ధి చేస్తుంది. ఈ రక్తం పిండానికి చేరుకోవటానికి పై రెండు గదుల మధ్య సహజంగా ఏర్పడే రంధ్రం (ఫొరామినా ఒవేల్) తోడ్పడుతుంది. బిడ్డ పుట్టి.. శ్వాస పీల్చుకొని, ఊపిరితిత్తులు పనిచేయటం మొదలెట్టాక దీని అవసరం ఉండదు. అందువల్ల క్రమంగా.. 4-6 వారాల్లో పూర్తిగా మూసుకుపోతుంది. కానీ కొందరిలో అలాగే తెరచుకునే ఉంటుంది. పుట్టు గుండె లోపాల్లో ఎక్కువగా. సుమారు 25% వరకూ కనిపించేవి జఠరికల మధ్య రంధ్రాలే. కొందరికి గుండె ప్రధాన రక్తనాళాల్లోనూ రంధ్రాలు ఏర్పడొచ్చు. ఎడమ జఠరిక నుంచి శరీరానికి రక్తాన్ని తీసుకెళ్లే బృహద్ధమని, కుడి జఠరిక నుంచి ఊపిరితిత్తులకు పోయే పుపుస ధమని మొదట్లో ఒకటిగానే ఉంటాయి. పిండం ఏర్పడే క్రమంలో ఇవి రెండుగా విడిపోతాయి. వీటి మధ్యలోనూ ఒక గోడ (అయోర్టో పల్మనరీ సెప్టమ్) ఉంటుంది. సాధారణంగా ఇది రెండు మూడు దిశల నుంచి వచ్చి, దగ్గరకు అతుక్కుపోతుంది. ఈ పొర సరిగా కలవకపోయినా, పూర్తిగా ఏర్పడకపోయినా రంధ్రాలు (అయోర్టో పల్మనరీ విండో) ఏర్పడే ప్రమాదముంది. కొందరికి గుండె మధ్యలో నాలుగు గదుల పనితీరును దెబ్బతీసేలా పెద్ద రంధ్రమూ (ఏవీ కెనాల్ డిఫెక్ట్) ఉండొచ్చు.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Published at D.No. 42-4-61/A2,Bhavani Residency,FFB,2nd Lane , Ramarajuvari veedi, Ramakrishnapuram, Vijayawada - 520011, Andhra Pradesh,Printed at Sri Muktheswara Publications, D.No. 29-23-11, Thadepalli Vari Veedi, Surya Rao Peta, Vijayawada - 520002, Andhra Pradesh. Fax: 040-24054446, Cell:9440265569
Email: bharathasakti@gmail.com, RNI APTEL/2010/36743, Editor: Kesaram Penta Reddy